17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 14 జూన్ 2024 | పేజీలు 11

# సమగ్ర విచారణ చేస్తాం

## అనుమతుల మాటున వ్యాపారం కథనానికి సంబంధించి విచారణ చేస్తాం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

సూర్య కథనానికి స్పందిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడారు. అనుమతుల మాటున వ్యాపారం పేరుతో సూర్య దినపత్రికలో గురువారం ప్రచురితమైన కథనానికి సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేస్తామని ఆమె తెలియజేశారు. గతంలో ఈ అంశానికి సంబంధించి స్పందన ద్వారా కూడా తమకు ఫిర్యాదు అందిందని

**'సూర్య' కథనానికి స్పందన**



తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో వాటిని కేవలం రాతపూర్వకంగా నివేదికలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారుల వ్యవహారంపై సమగ్ర విచారణ చేసేందుకు పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. వారు తాడిపత్రి ప్రాంతానికి వెళ్లి సమగ్ర విచారణ చేసి సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు. ఇలాంటి వ్యవహారం పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకొని వారిపై శాఖ పరమైన చర్యలు కూడా ఉంటాయన్నారు.

# సత్యకుమార్ రాక అన్నీ సంచలనాలే!!

కేవలం 39 రోజులకే ఎమ్మెల్యేగా గెలుపు

- 39 ఏళ్ల తరువాత ధర్మవరానికి దక్కిన అమాత్య పదవి
- 67 రోజులకే అటు ఎమ్మెల్యే, ఇటు మంత్రి పదవి దక్కించుకున్న సత్యకుమార్
- ఎన్డీఏ కూటమిలో మిన్నంటిన సంబరాలు




**ధర్మవరం మేజర్ న్యూస్..**

అందుకే ధర్మవరం ఆయనకు బీజేపీ టికెట్ కేటాయించడం నుంచి అమాత్య పదవి దక్కేవరకు అన్నినమ్మలేని విధంగా చిత్రవిచిత్రాలే చోటు చేసుకున్నాయి. అందుకే ధర్మవరం వాసులు సత్యకుమార్ ఓ ఆదృష్టజాతకుడంటూ కితాబు ఇస్తున్నారు. ఆయన విజయలోఎన్ని సంచనాలు ఉన్నాయో నియోజకవర్గానికి కూడా అంతే రీతిలో అభివృద్ధి. సంక్షేమం వైపు నడిపిస్తారన్న గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారు.

04



సత్యకుమార్ ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఓ సంచనలం గా మారాడు. రాష్ట్రంలో అందరి గెలుపు ఒక ఎత్తైతే సత్యకుమార్ గెలుపు ఒక ప్రత్యేకతను చాటుకోవడమే కాకుండా సంచనాలకు కేంద్ర బిందువుగా మారాడు. ధర్మవరంకు ఉన్న రికార్డులనే తిరగరాశన్నడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఆయనకు బీజేపీ టికెట్ కేటాయించడం నుంచి అమాత్యపదవి దక్కేవరకు అన్నినమ్మలేని విధంగా చిత్రవిచిత్రాలే చోటు చేసుకున్నాయి.



# అధికారులు అప్రమత్తంగా పనిచేయాలి

- హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి
- జిల్లా సమస్యలను రాష్ట్రస్థాయిలో ప్రస్తావించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాబోయే రోజుల్లో అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) ప్రాజెక్టుపై సంబంధిత ఎస్ఈ, ఈఈలు, డిఈ, ఏఈఈలతో జిల్లా కలెక్టర్ సమీక్ష

మిగతా 3లో



# రూ. 86 లక్షల ప్రాజెక్టులు మంజూరు..

**జేఎన్టీయూఏకు 8 పరిశోధన ప్రాజెక్టులు మంజూరు..**

రెండేళ్ళ వ్యవధిలో ప్రాజెక్టులు పూర్తి చెయ్యాలని నిర్దేశం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

విశ్వవిద్యాలయానికి జాతీయ ఉన్నత విద్యా మిషన్ క్రింద నూతన పరిశోధన ప్రాజెక్టులు మంజూరు కావడం జరిగిందని, మొత్తం 8 పరిశోధనా ప్రాజెక్టులకు రూపాయలు 86,00,000 లక్షలు నిధులు కేటాయించారన్నారు.

జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయానికి నూతనంగా 8 పరిశోధన ప్రాజెక్టులు దక్కాయని ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు తెలిపారు. వర్సిటి లో పరిశోధనలకు మంచి గుర్తింపు లభిస్తుందని, ఈ ప్రాజెక్టుల వలన విద్యార్థులకు పరిశోధనలకు మంచి అవకాశమని తెలిపారు.

మిగతా 2లో

# మెగా డిఎస్సీ కాదు.. మెగా ప్లస్ డిఎస్సీ

## చెప్పిన మాట ప్రకారం మెగా డిఎస్సీ పైనే మొదటి సంతకం

**నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ఫైల్ పై తొలి సంతకం చేసి నిరుద్యోగుల జీవితాల్లో భరోసా కల్పించారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఆంధ్రపదేశ్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 16,347 పోస్టులకు పచ్చజెండా ఊపారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయంపై రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. మెగా డీఎస్సీ ద్వారా అంచనాలకు మించిన పోస్టులు ప్రకటించారన్నారు. మెగా డీఎస్సీ కాదు మెగా డీఎస్సీ ప్లస్ అనిపించేలా 16,347 పోస్టుల ఫైల్పై తొలి సంతకం చేశారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని



మిగతా 2లో






## రాణినగర్ 4లో అంగన్వాడి బడిబాట కార్యక్రమం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరు లో ఉన్న రాణి నగర్ 4 లో గురువారం ఉదయం అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని సూపర్వైజర్ విష్ణువర్ధిని, అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీనరసింహ నేతృత్వంలో నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలు పునః ప్రారభమైన నేపథ్యంలో అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి అంగన్వాడి ద్వారా అందించే వివిధ సేవలపై అవగాహన కల్పించారు. మూడేళ్ల లోపు చిన్నారులందరు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలలో ఉండాలన్నారు. గర్భిణీలకు బాలింతలకు అందించే పౌష్టికాహారం గురించి వారికి వివరించారు. అంగన్వాడి ప్రాముఖ్యత గురించి నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలం డాల్ఫిన్స్ హోటల్ దగ్గర ఏదో గుర్తు తెలియని శవం ఉన్నదని డయల్ హండ్రెడ్ నుండి పోలీస్ వారికి సమాచారం రాగా వారు అక్కడికి పోయి విచారించగా ఆ గుర్తుతెలియని మృతదేహం గురించి ఎలాంటి సమాచారం తెలియ రాలేదు. అందుకని సదరు మృతదేహాన్ని అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీ కి తరలించడం అయింది. ఈ గుర్తు తెలియని మృత దేహం విషయంలో పత్రికా ప్రకటన ఇవ్వబడినది సదురు పత్రికలలో వచ్చిన ప్రచురణ ఆధారంగా మృతిని బంధువులు ఎవరైనా వచ్చినా యడల వారికి మృతదేహాన్ని అంత్యక్రియలు నిమిత్తం అప్పగించబడును లేదా తదుపరి చర్యలు తీసుకోబడతాయని తెలుపుకుంటున్నాను.

## ఎస్సీ హాస్టల్ అడ్మిషన్లు ప్రారంభం..

### అర్హులందరికీ సీటు కేటాయిస్తాం.. వార్డెన్ గురు ప్రసాద్



**కూడేరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు హాస్టల్ వార్డెన్ గురు ప్రసాద్ తెలిపారు. మొత్తం 60 సీట్లు ఖాళీ ఉన్నాయని, అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి సీటు కేటాయిస్తామన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురు ప్రసాద్ కోరారు. దరఖాస్తు ఫారాలు హాస్టల్లో లభిస్తాయని తెలిపారు.

## పండుగ వాతావరణంలో తెరుచుకున్న సంక్షేమ వసతి గృహాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ సహాయ సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని ప్రభుత్వ వసతి గృహాలు పండుగ వాతావరణం లో పునః ప్రారంభమయ్యాయి. సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి. రామ్మోహన్ పర్యవేక్షణలో వసతి గృహం సంక్షేమ అధికారి జి. జగన్నాథ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ బాలుర వసతి గృహం నెంబర్ 2 ను సిబ్బందితో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. నిన్నటితో పాఠశాలలకు వేసవి సెలవులు ముగియడంతో అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలు తెరుచుకున్నాయి. ఏప్రిల్ 23 నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించడంతో ప్రభుత్వ వసతి గృహాలు సైతం మూతపడ్డాయి. వసతి గృహాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, పంకాలు, లైట్లు సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయి. చాలా వసతి గృహాల్లో ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ప్రభుత్వ వసతి గృహాల్లో ప్రవేశం పొందే విద్యార్థులకు ఎలాంటి లోటు పాట్లు కలగకుండా అవసరమైన చర్యలు చేపడతామని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి. రామ్మోహన్ తెలిపారు. వసతి గృహంలో చేరే విద్యార్థులకు సీట్లు అందుబాటులో ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని త్వరితగతిన ప్రవేశాలు పొందాలని వసతి గృహం సంక్షేమ అధికారి జి. జగన్నాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాల్గవ తరగతి సిబ్బంది వై. ఆదినారాయణ, బి. మోహన్ బాబు, కే. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ‘మాతృ, శిశు మరణాలు నివారించాలి : డాక్టర్ ఈ.బి.దేవి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన మాతృమరణాలు మరియు శిశు మరణాలకు గల కారణాలు పైన సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని ,ముక్యంగ శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి గల కారణాలు తెలుసుకొని. తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ,ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు. గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి. రక్త హీనతతో. బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,తల్లీ బిడ్డల వైద్య సేవల విషయం లో. రెండు శాఖ లు. సమన్వయం చేసుకోవాలని కోరారు ,అలాగే మాతృ మరణం జరిగి నపుడు. జిల్లా నోడల్ టీం కూడా చేత్రస్థాయికి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు ,ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని , ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా,తక్కువ ఎత్తు ,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు, తల్లి మరియు బిడ్డకు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి. డా. యుగంధర్,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డాక్టర్స్. నవీన్ కుమార్ , రేణుక,శంకర్ నారాయణ. యం పి హెచ్ ఈ ఓ లక్ష్మన్న, ఎంపి హెచ్ యస్ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏకు 8 పరిశోధన ప్రాజెక్టులు మంజూరు..

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాజెక్టులు రెండేళ్ళ వ్యవధిలో ( 2024 నుండి 2026 వరకు) పూర్తి చెయ్యాలని, నిబంధన విధించారు. రీసెర్చ్, ఇన్నోవేషన్, క్వాలిటి ఇంప్రూవ్ మెంట్ కింద నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో బి. అజిత కు నానో కాంక్రీట్ యొక్క స్థిరత్వము ను అంచనా వేయడానికి గాను ప్రాజెక్టు మంజూరు అయినది. ఎలక్ట్రానిక్ విభాగం నుండి డాక్టర్ యస్. అరుణ మస్తాని కు ముఖ్యంగా మూర్చ రోగులకు తక్కువ ఖర్చుతో ఇంటి వద్దనే టెస్టు చేసుకొనే పరికరాలు డిజైన్ చేయడానికి ప్రాజెక్టు మంజూరు అయిందన్నారు. ఎలక్ట్రానిక్ విభాగం నుండి ఆచార్య డాక్టర్ డి. విష్ణు వర్ధన్ కు క్లిష్టమైన జబ్బులను గుర్తించడానికి డీప్ లెర్నింగ్ అల్గోరిత్మ్ ను ఉపయోగించి మెడికల్ ఇమేజ్ అనాసిలాస్ చేయడానికి ప్రాజెక్టు మంజూరు అయిందన్నారు. కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్య బి. దిలీప్ కుమార్ కు . బ్యాటరీలు, సూపర్ కేపాసిటర్ ఎలక్ట్రోడ్ మెటీరియల్ ను నీటి నుంచి హైడ్రోజన్, ఆక్సిజన్ ను వేరు చేయడానికి ఉపయోగించే ఎలాక్ట్రోడ్ మెటీరియల్ ను తయారు చేయడానికి ప్రాజెక్టు మంజూరు అయిందన్నారు. ఆచార్య యస్.వి సత్యనారాయణ కు ఇథనాల్ బయో ఫ్యూయల్ వాడడానికి కావలసిన సపరేషన్ టెక్నిక్స్ ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాన్ని పొందే పరికరాలను టెస్ట్ చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యము. గణిత విభాగం నుండి ఆచార్య ఆర్. భువన విజయ “ మగ్నతో హైడ్రోడైనానిక్ కన్వక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్ఫర్ ఇన్ మైక్రోపాలర్ ఫ్లూయిడ్ అనే ప్రాజెక్టు మంజూర అయిందని తెలిపారు. దీని ప్రాముఖ్యత ఏమిటంటే ఏరోస్పేస్, మెకానికల్ ఇండస్ట్రీ విభాగంలో ఉపయోగిస్తారు. గణిత విభాగం నుండి ఆచార్య ఇ. కేశవ రెడ్డి కు వయసులో పెద్ద వారికీ ఒక జాకెట్ ద్వారా వారు ఎక్కడ నడకలో కింద పడకుండా ఉండడానికి IOT మెషిన్ లర్నింగ్లను ఉపయోగించడం దీని ముఖ్య ఉద్దేశ్యమని, సివిల్ విభాగం నుండి ఆచార్య సి శశిధర్ కు ఐరన్ ఓర్ వేస్ట్ ను కాంక్రీట్ లో ఉపయోగించి కాంక్రీట్ యొక్క స్థిరత్వాన్ని పెంచడం ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యమన్నారు. ఈ ప్రాజెక్టులు మంజూరైన సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇటువంటి ప్రాజెక్టులు మరిన్ని మంజూరయ్యేలా ప్రతి అధ్యాపకుడు కృషి చెయ్యాలని దీని వలన వర్సిటిఅభివృద్ధికి మరింత దోహద పడుతాయని తెలిపారు.. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు, రెక్టార్ ఆచార్య ఎం. విజయ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, ప్రాజెక్టులు మంజూరు అయిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

## మెగా డిఎస్సీ కాదు.. మెగా ప్లస్ డిఎస్సీ

▸▸ మొదటి పేజీ తరువాయి

నిలబెట్టుకుంటూ ఇవాళ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పైన తొలి సంతకం చేశారన్నారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ఫైల్పై రెండో సంతకం, సామాజిక పింఛన్ల రూ.4వేలకు పెంపు దస్త్రంపై మూడో సంతకం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగు, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేయడం చారిత్మక నిర్ణయమన్నారు.

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను కలిసిన జనసేన లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంలో ఉప ముఖ్య మంత్రిగా నియమితులైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను అనంతపురం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు లాయర్ జి మురళీకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన పవన్ కళ్యాణ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి పవన్ కళ్యాణ్ మురళికి సూచించారు.

## 4 వ సౌత్ జోన్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్..

### 15 న నీలం సంజీవరెడ్డి స్టేడియంలో...

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నీలం సంజీవరెడ్డి స్టేడియం ( పీటి సి)లో 4 వ సౌత్ జోన్ టెన్నిస్, క్రికెట్ చాంపియన్ షిప్ – 2024 నిర్వహిస్తున్నట్లు ఏ.పి.డి. బి.సి.ఏ. ప్రధాన కార్యదర్శి అర్.డి ప్రసాద్, ఏ.డి.టి.బి.సి.ఏ ప్రెసిడెంట్ రేష్మ, కార్యదర్శి అన్వర్ తెలిపారు. ఈ నెల 15 న క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ ముఖ్యఅతిథిగా దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునితమ్మ, సింగణమల ఎమ్మెల్యే బండారు శ్రావణి పాల్గొంటున్నారని వారు తెలిపారు. మినీ సబ్ జూనియర్స్ అండర్ – 14 బాలబాలికలు పాల్గొనే ఈ కార్యక్రమా నికి ప్రధాన అతిథులుగా జనబలం రాష్ట్ర అధ్యక్షులు జనబలం బాబా, డిస్కవరీ ఆఫ్ అనంతపూర్ చానల్ ఎం. డి. అనిల్ కుమార్ రెడ్డి, అమ్మ సొసైటి రాష్ట్ర అధ్యక్షులు షేక్షా,ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ బద్దేనాయక్, అభిరామ్ సొల్యూషన్స్ ఎం.డి.పాటిల్ కొండారెడ్డి పాల్గొంటున్నారని వారు తెలిపారు. కార్యక్రమానికి క్రీడాకారులు, క్రీడాభిమానులు ఇతర మేధావి వర్గాలు అందరూ హాజరై క్రీడాకారులను ప్రోత్సహిం చాలని వారు విజ్ఞప్తి చేశారు.

## 15న వలి స్వామి 13వ సద్గురు ఆరాధన

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**

ఈనెల 15వ తేదీన పోలీస్ స్వామి 13వ సద్గురు ఆరాధన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 8 గంటలకు వెంకటాపురం శ్రీ సాయి కృప నిలయం లోని ఒలి స్వామి మహా సమాధి వద్ద గంధపూజ అభిషేకం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం అనంతపురంలోని హెచ్.ఎల్.సి కాలనీ వలి స్వామి ఆశ్రమంలో 10:30 నుంచి ఒంటిగంట వరకు భజన, మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని తెలిపారు.

# విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి...

### జిల్లా దళిత సంఘాల నాయకుల డిమాండ్...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ తిరుపాల్ ఆధ్వర్యంలో డి ఈ ఓ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపాల్ మాట్లాడుతూ.. పాఠశాల పేర్లపై పుస్తకాలు ముద్రిస్తున్నారని, కార్పొరేట్ పాఠశాలలు ఐకాన్ ఐపిఎల్ ఒలంపియాడ్ సి బ్యాచ్ పేర్లతో విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయన్నారు. డీఈఓ స్పందిస్తూ విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, ఎమ్మార్పీఎస్ రాప్తాడు నియోజకవర్గం కన్వీనర్ మందల ఫకీరప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోరి నాగరాజు



కనేకల్లు, మేజర్ న్యూస్ : వాల్మీకులు ను బీసీల నుంచి ఎస్టీలుగా మార్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోరి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకులు అయినటువంటి శాసనసభ్యులైనటువంటి కాలువ శ్రీనివాసులు గుమ్మనూరు జయరాం ఆంధ్రప్రదేశ్లో చాలామంది వాల్మీకులు ఉన్నారు. అయితే ఏ రాజకీయ నాయకున్ని అయిన వాల్మీకి సోదరులు అందరూ అడిగేది ఒకటే పక్కన రాష్ట్రం కర్ణాటక అయినటువంటి రాష్ట్రంలో వాల్మీకులు బీసీగా ఉంటే ఎస్టీగా చేర్చారు. మన ఆంధ్రప్రదేశ్లో మాత్రం ఎంతమంది రాజకీయ నాయకులు ఉన్న మన వాల్మీకులను బిసి నుంచి ఎస్టీలుగా ఎవరు చేయలేకపోయారు అని ఆవేదన వ్యక్తపరిచారు. పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలో ఉన్న వాల్మీకులు అంతా కలిసికట్టుగా ఏకతాటిపైకి వచ్చి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఒక ప్రణాళిక తయారు చేయాలన్నారు. విడతల వారీగా ఉద్యమాలు చేసి వాల్మీకులను బీసీ జాబితా నుండి ఎస్టీ జాబితాలో చేసెంతవరకు పక్క ప్రణాళిక ఉద్యమాలతో ముందుకు వెళ్లినప్పుడే వాల్మీకులకు ఎస్టి జాబితాలో స్థానం లభిస్తుందన్నారు. వాల్మీకులను బీసీలు నుంచి ఎస్టీలుగా చేర్చే విధంగా కేంద్రం దృష్టికి మన శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం తీసుకువెళ్లి వాల్మీకులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# టిఎన్టియుసి జెండాను ఆవిష్కరించిన గుమ్మనూరు నారాయణ స్వామి

గుంతకల్లు అర్బన్, మేజర్న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పట్టణంలోని మునిసిపల్ ఆఫీస్ నందు టిఎన్టియుసి (తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్) వారి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండాను ఆవిష్కరించి టిఎన్టియుసి కార్మిక సోదరులతో మాట్లాడటం జరిగింది. అనంతరం మునిసిపల్ కమీషనర్ పి.వెంకట రమణయ్యను మర్యాదపూర్వంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ స్వామి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసికట్టుగా ముందుకు వెళ్లి గుంతకల్లు అభివృద్ధికి తోడ్పడుదాం అని చెప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి సభ్యులు మరియు మున్సిపాలిటీ అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన, నాయకులు కార్యలర్తలు పాల్గొనడం జరిగింది.



# అధికారులు అప్రమత్తంగా పనిచేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలో ఇంజనీర్లు ఎప్పటికప్పుడు షెడ్యూల్ ప్రకారం తనిఖీలు నిర్వహించాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలని, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ, హెచ్.ఎల్.సి ఎస్ఈ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈలు ప్రతినెలా టూర్ డైరీని అందించాలన్నారు. ప్రాజెక్టు పరిధిలో ఏమైనా సమస్యలు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. జిల్లా నుంచి హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ, హెచ్.ఎల్.సి ఎస్ఈ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈలు ప్రతినెలా హెడ్ ఆఫీస్ కి వెళ్లాలని, జిల్లా సమస్యలను రాష్ట్రస్థాయిలో ప్రస్తావించాలని, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలన్నారు. అధికారులు హెచ్ఎన్ఎస్ఎస్, హెచ్.ఎల్.సి, మైనర్ ఇరిగేషన్ పరిధిలో చేపట్టిన ప్రాజెక్టులు, కాలువల వివరాలు పూర్తిగా తెలిసేలా గూగుల్ మ్యాప్ తయారు చేసి ఇవ్వాలన్నారు. జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చెట్లు, మొక్కల పెంపకానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని, నిపుణులతో సంప్రదించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చెట్లు, మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రవహించే పెన్నా రివర్ పరిధిలో గట్లపై మొక్కల పెంపకం చేయాలన్నారు.

ఈ సందర్భంగా హెచ్ఎన్ఎస్ఎస్, హెచ్.ఎల్.సి, మైనర్ ఇరిగేషన్ పరిధిలో జిల్లాలో ఉన్న రిజర్వాయర్లు, కాలువలు, ఆయకట్టు, ఎంతమంది అధికారులు, సిబ్బంది ఉన్నారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఎస్డిసి ఆనంద్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ దేశే నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెన్నెల శ్రీను, ఈఈలు రాజస్వరూప్ కుమార్, నారాయణ నాయక్, ప్రతాప్, శ్రీనివాస నాయక్, డిఈఈలు కృష్ణ దాస్ గుప్తా, గురునాథరెడ్డి, ఇతర డిఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లో వేచిన సంతకం...

### మెగా డీఎస్సీ ప్రకటన పట్ల హర్షం...

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు...

### జీవో నెంబర్ 117 రద్దు చేయాలని విజ్ఞప్తి..

### ఉమ్మడి అనంత జిల్లాకు ఎన్ని పోస్టులు అన్నది నేడు రానున్న స్పష్టత

అనంతపురం విద్య మేజర్ న్యూస్: నిరుద్యోగుల్లో మెగా డీఎస్సీ ప్రకటన ఎంతో సంతోషాన్ని నింపింది. గత వైసిపి ప్రభుత్వం లో ఆశించిన స్థాయిలో డీఎస్సీ నోటిఫికేషన్లు లేకపోవడంతో బిఈడి, టిటిసి చేసిన అనేకమంది నిరుద్యోగులు ఉసురుమన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తాను అధికారంలోకి వస్తే మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే పెడతానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 16,347 పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ కేటాయిస్తూ తొలి సంతకం చేయడం పట్ల నిరుద్యోగుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అయితే జీవో నెంబర్ 117 రద్దు చేయడం ద్వారా మరిన్ని పోస్టులు పెరిగే అవకాశం ఉందన్న ఆశాభావాన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యక్తం చేస్తుండడం గమనార్హం. ఏదేమైనా.. ఎన్నాళ్లో వేచిన సంతకం.. నేడు దస్త్రం పై పడడంతో డీఎస్సీ లో ఉద్యోగాన్ని కైవసం చేసుకునేందుకు నిరుద్యోగులు సన్నద్ధమవుతున్నారు.



### మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి.. : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్..

ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మెగా డిఎస్సి పై తొలి సంతకం చేయడం సంతోషం. పాఠశాల ల విలీనానికి కారణం అయిన జి ఓ 117 ను రద్దు చేసింటే పోస్టులు ఇంకా పెరగడానికి ఆస్కారం ఉండేది. వీలయినంత త్వరగా డి ఎస్సి నోటిఫికేషన్ ఇచ్చి టీచర్ల పోస్టులు భర్తీ చేస్తే విద్యావ్యవస్థ మెరుగుపడుతుందని విజయ్ భాస్కర్ అన్నారు.



### మెగా డీఎస్సీ ప్రకటన హర్షనీయం:

#### గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగవత్ రవీంద్రనాథ్..

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ మీద నా తొలి సంతకం అని ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేసారు. అన్న మాట ప్రకారం ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా 16347 పోస్టులను అన్ని కేటగిరిలో విడుదల చేయడం హర్షించదగ్గ విషయం. ఎన్నో సంవత్సరాలుగా టిటిసి, బిఈడి చేసి నిరుద్యోగులు ఏమి చేయాలో తోచక ఎదురుచూస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఇవాళ డీఎస్సీ ప్రకటన శుభ పరిణామం అని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ పేర్కొన్నారు.

# ఘనంగా తొలిరోజు బాల మేధావి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభం





డి హీరేహళ్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కళ్లెం గ్రామంలో వేలాది మంది పేద విద్యార్థులకు బాల మేధావి స్కూల్ విద్యను అందించడంతోపాటు, తక్కువ ఫీజులు తీసుకుంటూ నిరుపేద కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులకు విద్యనందించడంలో మొదటి స్థానంలో మరియు 2023 24 సంవత్సరంలో 10వ తరగతి అత్యంత అధికంగా ఉత్తీర్ణ పొందిన మండలంలో మొదటి స్థానంలో ఉంది. తొలిరోజు స్కూలు ప్రారంభోత్సవానికి విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులతో రిబ్బన్ కట్ చేసి బాల మేధావి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులు ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే బాల మేధావి ఇంగ్లీష్ మీడియం ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఒక దేవాలయంగా భావించి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.

# రెండవ సంతకంతో ల్యాండ్ టైటిల్ యాక్ట్ నుండి ప్రజలకు విముక్తి కలిగించిన నారా చంద్రబాబు నాయుడు

### టిడిపి లీగల్సెల్ రాష్ట్ర కార్యదర్శి డా బిఎస్ కృష్ణారెడ్డి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :



ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఫైల్ పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవ సంతకం చేసిన విషయాన్ని టిడిపి లీగల్సెల్ రాష్ట్ర కార్యదర్శి డా బిఎస్ కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో కొన్ని నెలల నుండి జగన్ ప్రభుత్వం పై న్యాయవాదుల పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం జరిగింది. ఆ సమయంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే నా రెండవ సంతకం ప్రమాణ స్వీకారం అయిన వెంటనే ల్యాండ్ టైటిల్ ఆక్ట్ ని రద్దు చేసి ప్రజలు కాపాడుతానని ఆరోజు ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల విజయంగా భావిస్తూ చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. టిడిపి అధినేత ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటిల్ ఆక్ట్ నుండి రైతులకు ప్రజలకు, విముక్తి కలిగించారని ఈ సందర్భంగా తెలిపారు.



## రాష్ట్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన అనంత టిడిపి నేతలు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అఖండ విజయాన్ని సాధించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు, పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, టీజీ భరత్ తదితర మంత్రులను వారి నివాసాల్లో కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. వీరితోపాటు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన బోండా ఉమామహేశ్వర రావు ని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంకుచైర్మన్ జేఎల్ మురళీధర్, ఆంధ్ర ప్రదేశ్ శాప్ రాష్ట్రమాజీ డైరెక్టర్ ప్రముఖ ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకుడు కేఎం షకీల్ షఫీ, కాపు కార్పొరేషన మాజీడైరెక్టర్ రాష్ట్ర కార్యదర్శి కంట రాయల్ మురళీమోహన్. బుగ్గయ్య చౌదరి, ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకులు తాజుద్దీన్, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు కాయగూరల శ్రీధర్ యువ నాయకుడు అనిల్ నాయుడు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన కాయగూరల లక్ష్మి పతి, పత్తి చంద్రశేఖర్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా నియమితులైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## అనంత అహుడా కథనంపై స్పందించిన వైఎస్. జగన్

### రాష్ట్ర వ్యాప్తంగా చైర్మన్ రాజీనామాలకు ఆమోదం

(సూర్య ఎఫెక్ట్ )


సందేహమేలా.. మహాలక్ష్మి "రాజీ"నామాలు!?
అయోమయంలో రియల్ వ్యాపారులు, బిల్డర్లు

అనంతపురం, మేజర్ న్యూస్: సందేహమేలా మహాలక్ష్మి రాజీనామాలు, మీడియాకు సమాచారం బహిర్గతం కాలేదంటూ మేజర్ న్యూస్ ప్రముఖంగా జిల్లా ఎడిషన్ లో ఒక కథనాన్ని ప్రచురించింది. రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల అహుడా చైర్మన్ పదవులు రాజీనామా చేయలేదని స్పష్టంగా అందులో తెలియజేశాము. ఈ కథనం రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పందించారు. అందులో భాగంగానే గురువారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అహుడా చైర్మన్ రాజీనామాలను ఆమోదం తెలపాలని ప్రభుత్వానికి తెలియజేశారు. జగన్ విజ్ఞప్తి మేరకు ఏపీ ప్రభుత్వం రాజీనామాలు అన్నింటిని ఆమోదం తెలుపుతున్నట్లు స్పష్టంగా జిఓ ఆర్ టి నెంబర్ 444 ను విడుదల చేసింది.

## కిమ్స్ సవీరా ఆస్పత్రిలో అత్యాధునిక న్యూరోసర్జరీ ఐసీయూ ప్రారంభం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన, రోగుల సంరక్షణ విషయంలో అత్యంత నిబద్ధతకు పేరొందిన కిమ్స్ సవీరా ఆస్పత్రిలో అత్యాధునిక న్యూరోసర్జరీ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ)ను ప్రారంభించారు. ఎస్.వి. కిషోర్ రెడ్డి, డాక్టర్ పి.శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ అబీబ్ రాజా పాల్గొన్నారు. సంక్లిష్టమైన న్యూరోసర్జరీలు చేయించుకుని, ఆ తర్వాత కూడా ఇంటెన్సివ్ న్యూరోలాజికల్ పర్యవేక్షణ, చికిత్స అవసరమైన రోగులకు అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఏర్పాటుచేశారు.

### అత్యున్నత సాంకేతికత, నైపుణ్యం

కొత్త న్యూరోసర్జరీ ఐసీయూలో అత్యాధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు ఉన్నాయి, రోగులకు అందుబాటులో ఉన్న అత్యంత అధునాతన సంరక్షణ లభిస్తుంది. యూనిట్ ముఖ్యాంశాలు: అడ్వాన్స్ డ్ మానిటరింగ్ సిస్టమ్స్: రోగుల పరిస్థితులను ఖచ్చితమైన, రియల్ టైమ్ మదింపు కోసం నిరంతర న్యూరోలాజికల్, ఫిజియోలాజికల్ మానిటరింగ్.
హైటెక్ ఇమేజింగ్: ఎంఆర్ఐ, సీటీ స్కానర్లతో సహా ఆన్-సైట్ అడ్వాన్స్ ఇమేజింగ్ టెక్నాలజీ సాయంతో తక్షణ రోగనిర్ధారణ. ప్రత్యేక పరికరాలు: సంక్లిష్టమైన మెదడు, వెన్నెముక శస్త్రచికిత్సల కోసం రూపొందించిన అత్యాధునిక న్యూరోసర్జికల్ పరికరాలు నిపుణులైన వైద్య బృందం అత్యంత నైపుణ్యం కలిగిన న్యూరోసర్జన్లు, ఇంటెన్సివిస్టులు, ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బందితో కూడిన మల్టీడిసిప్లినరీ బృందంతో కూడిన న్యూరోసర్జరీ ఐసీయూ... రోగులకు సమగ్ర సంరక్షణను అందిస్తుంది. ప్రతి రోగికి ఉండే వేర్వేరు ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన చికిత్సా ప్రణాళికలను అందించడానికి మా బృందం అంకితమైంది. సాధ్యమైనంత ఉత్తమ ఫలితాలను అందిస్తుంది.

### రోగి ఆధారిత చికిత్సలు

కిమ్స్ సవీరా ఆస్పత్రిలో పేషెంట్ కేర్, కంఫర్ట్ మా మొదటి ప్రాధాన్యత. న్యూరోసర్జరీ ఐసీయూలో రోగి కోలుకునేందుకు అవసరమైన సాయం చేయడంతో పాటు.. రోగులు, వారి కుటుంబసభ్యులకు ప్రశాంతమైన వాతావరణాన్ని అందించడానికి ఆధునిక సౌకర్యాలను కలిగి ఉంది. న్యూరోసర్జికల్ చికిత్సలలోని సంక్లిష్టతలను నావిగేట్ చేయడంలో కుటుంబాలకు సహాయపడటానికి మా కేర్ బృందం ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది.

### అత్యున్నత వైద్యానికి కట్టుబడి ఉంటాం..

ఈ సందర్భంగా కిమ్స్ సవీరా ఆస్పత్రిలోని కన్సల్టెంట్ న్యూరోసర్జన్లు డాక్టర్ సి. అనిల్, డాక్టర్ మోహన మురళీకృష్ణ, కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ రవిశంకర్ సి, డాక్టర్ చంద్రశేఖర్ టి మాట్లాడుతూ, "అత్యాధునిక వైద్యచికిత్సలు అందించడంలో ఇప్పటికే కట్టుబడి ఉన్న మాకు.. ఇప్పుడు ఈ సరికొత్త న్యూరోసర్జరీ ఐసీయూను ప్రారంభించడం మరో అద్భుతమైన మైలురాయి. మా రోగులకు అత్యున్నత స్థాయి ప్రత్యేక వైద్యచికిత్సలు అందించడం, అందుకు అత్యాధునిక వైద్య పరిజ్ఞానం, నైపుణ్యాలను ఉపయోగించడం ఈ కేంద్రం వల్ల సాధ్యమవుతాయి" అని చెప్పారు.
కిమ్స్ సవీరా ఆస్పత్రి చాలా సంవత్సరాలుగా వైద్య పరమైన ఆవిష్కరణలు, రోగుల సంరక్షణ విషయంలో ముందంజలో ఉంది. మేం సేవలు అందించే ప్రజల ఆరోగ్యం, సంక్షేమాలను మెరుగుపర్చే లక్ష్యంతో మా ఆస్పత్రిలో పలు రకాల సమగ్ర వైద్యసేవలు, అత్యాధునిక చికిత్సలు, సమగ్ర సంరక్షణ అందిస్తున్నాము. మా నిబద్ధత కలిగిన వైద్య నిపుణులు రోగుల చికిత్సలోని ప్రతి ఒక్క అంశంలోనూ అత్యున్నత స్థాయి సేవలు అందించేందుకు సదా కృషిచేస్తారు.
న్యూరోసర్జరీ ఐసీయూ గురించి మరింత సమాచారం కోసం, అపాయింట్‌మెంట్ కోసం దయచేసి ఆస్పత్రి వెబ్‌సైట్‌ను సందర్శించండి లేదా కాంటాక్ట్ సమాచారాన్ని సంప్రదించండి.





## సత్యకుమార్ రాక అన్నీ సంచలనాలే!

▸▸ మొదటి పేజీ తరువాయి

### టికెట్ రావడమే ఓ సంచలనం...

సత్యకుమార్యాదవ్ ఉమ్మడి జిల్లా కడపజిల్లాకు చెందినవ్యక్తి.ఆయన ఎంపీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన అది ఫలిం చలేదు. అదేతరుణంలో ధర్మవరం ఎమ్మెల్యే టికెట్ కోసం గోనుగుంట్ల సూర్యనారాయణ తన రాజకీయ చతురతను ఉపయోగించి ఎన్డీఏ పొత్తులో బాగం గా ధర్మవరానికి బీజేపీ టికెట్ కేటాయించేలా చేశారు. అందరూ గోనుగుంట్ల సూర్యనారాయణకే టికెట్ వస్తుందన్న తరుణంలో మారిన రాజకీయ శమీకరణాలు ఒక్కసారిగా మార్పును తీసుకొచ్చాయి. ఎంపీ టికెట్ రాక నిరాశతో ఉన్న సత్యకుమార్యాదవ్కు ధర్మవరం అసెంబ్లీటికెట్ దక్కేలా చేసింది. సత్యకుమారు టికెట్ కేటాయించిన తరువాత ఏప్రిల్ 4న మొదటి సారిగా ధర్మవరం నియోజకవర్గంలోకి అడుగుపెట్టారు. అప్పటికి సార్వత్రిక ఎన్నికల పోలింగ్ 39రోజులు మాత్రమే ఉంది. ఇందులోకూడా నామినేషన్లు, పరిచయ కార్యక్రమాలతో దాదాపు 10 రోజులు సమయం గడిచిపోయింది. ఉన్న 29 రోజుల్లోనే ఒక ప్రణాళిక బద్దంగా ప్రచారం నిర్వహించడంతోపాటు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ వెన్నుదన్నుగా నిలుస్తూ ఎప్పటికప్పుడు కేడర్ను ఉత్సాహ పరుస్తూ దాదాపు 10 రోజులు సమయం గడిచిపోయింది. ఉన్న 29 రోజుల్లోనే ఒక ప్రణాళిక బద్దంగా ప్రచారం నిర్వహించడంతోపాటుటీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ వెన్నుదన్నుగా నిలుస్తూ ఎప్పటికప్పుడు కేడర్ను ఉత్సాహ పరుస్తూ సత్యకుమార్ గెలుపులో వందశాతం ఆయన ప్రమేయం ఉందన్నది నియోజకవర్గం లోనే కాకుండా ఉమ్మడి అనంతజిల్లా వ్యాప్తంగా అందరికి తెలిసిందే. అనంతరం సత్యకుమార్ ధర్మవరంకు అడుగు పెట్టిన తరువాత 67 రోజులకే అమాత్యపదవి కూడా వరించడం ఓ సంచలనమే. ఇది కాక మరో ప్రత్యేకతను కూడా సత్యకుమార్ ద్వారా ధర్మవరానికి తీసుకువచ్చింది.. దాదాపు 4 దశాబ్దాల తరువాత ధర్మవరం చేనేత పరిశ్రమ ఇంట మంత్రిపదవి సత్యకుమార్యాదవ్ రూపంలో వరించడం విశేషం. ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ శ్రేణులు ప్రాణాలను పణంగా పెట్టి వైసీపీ నాయకుల దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎదుర్కొంటూ సత్యకుమార్ విజయంలో సత్యమైన విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పణంగా పెట్టి వైసీపీ నాయకుల దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు ఎదుర్కొంటూ సత్యకుమార్ విజయంలో సత్యమైన విజయా న్ని అందించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ విజయాలన్నీ ఎన్డీఏ కూటమి శ్రేణుల కష్టానికి ఫలితమేనన్నది. స్పష్టంగా అర్థమవుతోంది.

### 39 ఏళ్ల తరువాత ధర్మవరానికి మంత్రి పదవి...

39 సంవత్సరాల తరువాత ధర్మవరం నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కింది. రాష్ట్రంలో ధర్మవరం శాసనసభ ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు కేవలం ఇద్దరికి మాత్రమే మంత్రి పదవి వరిం చగా మూడవ వ్యక్తిగా సత్యకుమార్యాదవ్కు దక్కింది. టీడీపీ పార్టీ ఏర్పడకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి పీవీచౌదరి మంత్రిగా పనిచేయగా టీడీపీ ఆవిర్భావం తరువాత 1985లో గరుడమ్మగారి నాగిరెడ్డికి మంత్రి పదవి దక్కింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు నాలుగు దశాబ్దాలు గడచిన ధర్మవరానికి మంత్రి పదవి ఊరిస్తూ వస్తూ ఉండేది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బీజేపీతరపున సత్యకుమార్ యాదవ్కు టికెట్ దక్కడంతో తక్కువ వ్యవధిలో విజయం సాధిం చడం, అంతే వేగంతో అమాత్యపదవి కూడా దక్కడం ధర్మవరం నియోజకవర్గ ప్రజలనే ఆనందింపచేస్తోంది.

### మిన్నంటిన సంబరాలు...

ధర్మవరంలో బీజేపీకి ఎటువంటి ఓటు బ్యాంకు లేకపోయిన మిత్రపక్షాల సహకారంతో బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ విజయదుందుబిమోగించడం డిల్లీపెద్దల ఆశీస్సులతో మంత్రి పదవి కూడా లబించడం పట్ల నియోజకవర్గ ప్రజల ఆనందోత్సవాలకు హద్దేలేకుండా పోయింది. ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు బారీఎత్తున సంబరాలు చేసుకోగా మళ్లీ మంగళవారం రాత్రి మంత్రి పదవి దక్కిందన్న వార్త రావడంతో అబిమానుల్లో ఉత్సాహం రెట్టింపైంది.పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోసైతం గ్రామ, గ్రామాన బాణాసంచాలు కాల్చి కేక్ లు కట్ చేసితమ ఆనందోత్సవాలను జరుపుకున్నారు. ధర్మవరంలో అవినీతిపాలన అంతమొదిం చామని నీతివంతమైన పాలన అందించడమే సత్యకుమార్ ద్యేయమని పలువురుకూటమి అబిమానులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా సత్యకుమార్ ధర్మవరంలో అడుగు పెట్టినప్పటి నుంచి సంచనాలే సంచనాలు రేకెత్తించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నమ్మిన ఓటర్లకు న్యాయం చేయాల్సిన బాధ్యత కూడా సత్యకుమార్ యాదవ్ పై ఎంతైనా ఉంది.

# విలువలతో కూడిన విద్యను అందించండి

**– ఎమ్మెల్యే పరిటాల సునీత – విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ..**



రామగిరి మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం నసనకోట సమీపంలో ఉన్న గత టిడిపి ప్రభుత్వం హయాంలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా నిర్మించిన మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సునీతమ్మకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మ్మ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని, అప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించిన వారము అవుతామని ఆమె ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థినులకు నోట్ బుక్స్, బెడ్ షీట్స్, భోజనం ప్లేట్లు పంపిణీ చేశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని టిడిపి ప్రభుత్వం విద్య కోసం ఎంతో కృషి చేస్తుందని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థుల అవసరాల గురించి పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా బేగంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందికుంట ఆర్థిక సాయం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కే. పూలకుంట కు చెందిన టీడిపి కార్యకర్త రాము ప్రమాదవశాత్తు బైక్‌లో పడి గాయపడీ చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రూ. 20 వేలు ఆర్థిక సాయం అందిం చారు. ఈ మొత్తం ను మండల కన్వీనర్ రాజశేఖర్ గాయపడ్డ రాము కుటుంబ సభ్యులుకు అందిం చారు. పార్టీ కార్యక ర్తలకు అండగా నిలు స్తున్న కదిరి ఎమ్మెల్యేకు పలువురు ధన్య వాదములు తెలిపారు. మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎద్దుల ఆంజినప్ప, నాసు నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిలుస్తోంది.. కార్యక్రమం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని రివర్స్ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో కదిరి సిడిపిఓ రాధిక ఆధ్వ ర్యంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగం గా రెండు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలకు అంగన్వాడీ పిలుస్తోంది పేరుతో వారిని కేంద్రంలో చేర్పించు కొని విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా రెండు సంవత్స రాలు పైబడిన సంవత్సరాలకు లోపు ఉన్న పిల్లలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా విద్యాబోధన చేయడం జరుగుతోం దని తెలియజేశారు. తల్లులు తమ పిల్లలను అంగన్వా డీలో చేర్పించాలని సూచించారు. అనంత రం కాలనీలో అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మమత, పాఠశాల హెచ్ఎం లావణ్య, అంగన్వాడి కార్యకర్తలు విజ యలక్ష్మి ,విజయ కుమారి, సంధ్య, సుగుణ, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంకు ఉత్తర్వులు అందజేసిన ఎంఈఓ

కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండలంలోని సున్నప్ప గుంట తండా లో ఉన్న మండల పరిషత్ పాఠశాలలో హెచ్ఎం దేవరకొండ శ్రీనివాసులు బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా గురువా రం ఎంఈఓ చెన్నకృష్ణ ఆయనకు ఉత్తరవు లిచ్చి పాఠశాల విధుల్లోకి చేరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ కదిరి ప్రాంత సీనియర్ నాయకులు సునీల్ కుమార్, మల్లికార్జున, మధుసూదన్, భార్గవ్, బ్రహ్మేంద్ర,పవన్ తదితరులు పాల్గొన్నారు.



# చర్యలు లేవు..

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో మందుల నిలువ అంశానికి సంబంధించి చర్యలు నిల్**

**– అక్రమంగా మరోచోటికి మార్చిన పట్టించుకోని వైనం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో గత మూడు రోజులుగా జరుగుతున్న వ్యవహారంపై ఆ శాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత పది నెలల నుంచి ఇష్టానుసారంగా వ్యవహరించి మందులను డంపు చేసిన వ్యవహారం అత్యంత చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో అధికారులు దానిపై తీవ్ర అనాసక్తిగా ఎలాంటి చర్యలకు నోచుకోవడం లేదు. సంబంధిత అధికారులపై కేవలం ఒక మెమోను అందించి వారు చెప్పిన అంశానికి పూర్తిస్థాయిలో సహకారం అందించేలా వారు చర్యలు చేపట్టారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో జరిగిన ఈ తంతుపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పెద్ద సంఖ్యలో డబ్బులు చేతులు మారాయని దీంతో సంబంధిత శాఖ అధికారులు కేవలం తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.



**ఉన్నతాధికారులకు చెప్పకుండా స్టాక్ కనుమరుగు**

ఉన్నతాధికారులకు కనీస నివేదిక అందించకుండా జిల్లా త్వరిత చికిత్స కేంద్రం నుంచి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ బిల్డింగ్ లోకి మార్చిన సంఘటన సంబంధించి వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కనీస ఉన్నతాధికారులకు నివేదికలు అందించకుండా కేవలం తమ ఇష్టానుసారంగా వ్యవహరించిన వారి సిబ్బందిపై కేవలం మామూళ్ల మత్తులో తోగుతున్న ఉన్నతాధికారులు ఇలాంటి వ్యవహారానికి వత్తాసు పలుకుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి భారీ ఎత్తున నగదు బదిలీ అయిందని దీంతో సంబంధిత శాఖ అధికారులే వారిని రక్షించేందుకు ఇలాంటి చర్యలకు దిగారని తీవ్ర ఆరోపణల వ్యక్తం అవుతున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఇలాంటి వ్యవహారం రోజువారిగా మారిందంటూ తీవ్రస్థాయిలో ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగులే ఆరోపిస్తున్నారు.

**వ్యవహారానికి వత్తాసు**

జిల్లా ఉన్నతాధికారి కనుసన్నలలోనే ఈ మొత్తం వ్యవహారం నడిపిందని దీంతో సంబంధిత వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎలాంటి సమాచారం లేకుండా మందులను బదిలీ చేసిన వ్యక్తులపై సిబ్బందిపై కేవలం నామమాత్రపు మెమోలను అందించి ఈ మొత్తం వ్యవహారాన్ని తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి నిర్లక్ష్యపు వ్యవహారం కొనసాగుతోందని తీవ్రంగా మండిపడుతున్నారు. వీటికి సంబంధించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపకుండా కేవలం ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారిని రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆ శాఖకు చెందిన ఉద్యోగుల ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నతాధికారులకు నివేదిస్తాం**

**– డాక్టర్ ఈబీ దేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనంతపురం**



ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించి జరిగిన తంతుతో వారు అందించిన రాతపూర్వకమైన నివేదికలను ఉన్నతాధికారులకు నివేదిస్తాం. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం. అంశాన్ని జిల్లా ఉన్నతాధికారులకు సైతం వివరించాం.

# రైతు భరోసా కేంద్రాన్ని.. అలా ఎలా కట్టారు..?

**– పునాదుల నుంచి ఊట నీరు వస్తుంటే పట్టించుకోరా.. – నాసిరకం నిర్మాణాలకు ఇదే ప్రత్యక్ష ఉదాహరణ**

**– వెంటనే చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ మండల అధికారులకు పరిటాల సునీత ఆదేశం...**



రామగిరి మేజర్ న్యూస్: వైసిపి ప్రభుత్వంలో నాసిరకం నిర్మాణాలకు రామగిరి మండలం నసనకోట పంచాయతీలో నిర్మించిన రైతు భరోసా కేంద్రమే సాక్ష్యం అని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గురువారం ఆమె నసనకోట పంచాయతీ కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. అయితే భవనం పునాదుల్లోంచి ఊట నీరు వస్తుండటంపై ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రైతులకు, ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించాల్సిన ప్రభుత్వ భవనాలను ఇలా నాసిరకంగా నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ ధనార్జనే ధ్యేయంగా పని చేసిన గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతోందన్నారు. భవనాన్ని పరిశీలించి, భవనానికి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని పంచాయతీ రాజ్ శాఖ జేఈ కిరణ్ కు సూచించారు. భవనం చుట్టు ట్రెంచింగ్ కొట్టి.. ఊట నీరు వలన భవనం పునాదులు దెబ్బతినకుండా చూడాలన్నారు. ఇంకా మండలంలో ఇలాంటి నిర్మాణాలు ఎక్కడెక్కడ ఉన్నాయో చూడాలన్నారు.

# ఈద్గా మైదానంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: బక్రీద్ పర్వదినం సందర్భంగా వేలాది మంది ముస్లిం సోద రులు కదిరి పట్టణం లోని ఈద్గా మైదానం లో ప్రార్థనలు నిర్వహించుకోవడం అన్వాయితీగా వస్తుంది. ఈనెల 17వ తేదీన బక్రీద్ పర్వదినం సందర్భంగా గురువా రం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్ ఈద్గా మైదానంను పరిశీలించారు. ఈద్గా మైదానంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. ఈద్గా ఆవరణమును పరిశు భ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, ఫయాజ్, ఎం ఎన్ ఖతాబ్, మున్సిపల్ అధికా రులు, టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ, అవగాహన సమావేశం



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుష్ప ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాస ఉత్సవ ర్యాలీ మరియు అవగాహన సమావేశంను నిర్వహించడం జరిగింది. జూన్ మొదటి వారం నుంచి విశాలమైన వర్షాలు కురవడంతో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైనేజీలు శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం వంటి కార్యక్రమాలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. కల్షిత నీరు ఆహారంపై పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా డాక్టర్ పుష్ప తెలియజేశారు. జ్వరం ఒళ్ళు నొప్పులు ఇతర సమస్యలు ఏమున్నా సమీపంలో ఉన్న పీహెచ్సీ సెంటర్ కి వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిందిగా గ్రామస్తులకు తెలియజేశారు. ఎంపీడీవో ఆఫీసు నుంచి బస్టాండ్ కూడలి వరకు బ్యానర్లు పట్టుకొని అవగాహన ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, ఇఓఆర్డి సత్యబాబు, మలేరియా ఇంచార్జ్ బి కోదండరాంరెడ్డి, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగింది. మలేరియా వ్యతిరేక మాస ఉత్సవ ర్యాలీ మరియు అవగాహన సమావేశం విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుష్ప ఆధ్వర్యంలో విడపనకల్లు లో జరిగింది. జూన్ మొదటి వారం నుంచి విశాలమైన వర్షాలు కురవడంతో మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ జ్వరాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైనేజీల శుభ్రం చేయడం బ్లీచింగ్ చల్లడం వంటి కార్యక్రమాలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. కలుషిత నీరు ఆహారంపై పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా డాక్టర్ పుష్ప తెలియజేశారు. జ్వరం ఒళ్ళు నొప్పులు ఇతర సమస్యలు ఏమున్నా సమీపంలో ఉన్న పీహెచ్సీ సెంటర్ కి వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిందిగా గ్రామస్తులకు తెలియజేశారు. ఎంపీడీవో ఆఫీసు నుంచి బస్టాండ్ కూడలి వరకు బ్యానర్లు పట్టుకొని అవగాహన ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, ఇఓఆర్డి సత్యబాబు, మలేరియా ఇంచార్జ్ బి కోదండరాంరెడ్డి, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సత్యసాయి జిల్లా నూతన మంత్రులను కలసిన కోటి బాబు

**-తొలిసారిగా మంత్రి పదవులు చేపట్టడం అభినందనీయం**

**-కొత్త మంత్రుల తో జిల్లా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుంది**





**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు సత్యసాయి జిల్లాకు బీసీ వర్గానికి చెందిన ఇద్దరికీ మంత్రి పదవులు ఇవ్వడం జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక మార్కు ఉంటుందని కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు పేర్కొన్నారు. గురువారం కోటి సూర్యప్రకాష్ బాబు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లాకు రెండు మంత్రి పదవులు ఇవ్వగా ఇద్దరికీ వెనుకబడిన తరగతి వర్గాలకు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ధర్మవరం ఎమ్మెల్యే బీజేపీ తరపున ఎన్నికైన సత్య కుమార్ యాదవ్ తో పాటు పెనుగొండ ఎమ్మెల్యే కురుబ సామాజిక వర్గానికి చెందిన సంజీవరెడ్డి గారి సవితమ్మకు మంత్రి పదవి కేటాయించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. సత్య కుమార్ యాదవ్ సవితమ్మలు నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం అనంతరం కోటి సూర్య ప్రకాష్ బాబు అమరావతిలో కలిసి ఇరువురిని శాలువాతో పాటు ఓకే అయితే సన్మానించారు. కోటి సూర్య ప్రకాష్ బాబు ఎన్నికల సమయంలో వైసీపీకి గుడ్ బై చెప్పి సత్యకుమార్ వెంట నడిచారు. సత్య కుమార్ విజయంలో కీలక పాత్ర పోషించారు. బత్తలపల్లి తాడిమర్రి ముదిగుబ్బ మండలాల్లో ఎన్నికల సమయంలో పలువురిని బిజెపి వైపుకు ఆకర్షింప జేసి అలా చేసి సత్తి కుమారి యాదవ్ విజయానికి తోడ్పాటు అందించడంలో ఆయన కృషిని కూడా మరువలేనిదే. ఈ సందర్భంగా సత్య కుమార్ యాదవ్, సవితమ్మ లు కోటి సూర్య ప్రకాష్ బాబుని ఆప్యాయంగా పలకరించి తమ విజయంలో కీలక పాత్ర పోషించడం వల్లనే ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పదవిని సైతం అధిరోహించామని మీ అందరి కృషి ఫలితమేనా అని వారి సందర్భంగా కొనియాడారు.

## చట్ట ఉల్లంఘనకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**-జిల్లా ఎస్పీ గౌతమి సాలి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎలాంటి వారైనా గొడవలు, అల్లర్లకు దిగి చట్ట ఉల్లంఘనకు పాల్పడితే ఎలాంటి వారిని ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ గౌతమి సాలి అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ ఉరవకొండ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. పోలీస్ అధికారులతో మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిరంతరం మొబైల్ పార్టీల పెట్రోలింగ్ నిర్వహించాలని, అవసరమనుకుంటే పట్టణంలోనే కాకుండా గ్రామాల్లో కూడా పికెట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా అల్లర్లు, విధ్వంసాలకు పాల్పడితే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డి.ఎస్.పి శివ భాస్కర్ రెడ్డి, ఉరవకొండ అర్బన్ సీఐ సురేష్ బాబు, ఎస్సై రాఘవేంద్రప్ప పాల్గొన్నారు.

## ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరమును సద్వినియోగం చేసుకోండి

**- డా ఎస్. పద్మావతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పార్థసారధి నగర్,పుట్టపర్తి రోడ్డులో గల దేవీ నర్సింగ్ హోమ్ లో ప్రతి రెండవ శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ నిర్వాహకురాలు డాక్టర్ ఎస్. పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు పుట్టకపోవడం అనేది చికిత్స చేయదగిన మరొక వైద్య స్థితి అని తెలిపారు. అనేకసార్లు గర్భస్రావాలు కావడం, రిపోర్టులు మామూలుగా ఉన్నప్పటికీ గర్భం దాల్చక లేకపోవడం, పి సి ఓ ఎస్ సమస్యలు, ఫాలోపియన్ ట్యూబ్ పోవడం, అనేక ఐయుఐ లేదా ఐవీఎస్ వైఫల్యాలు పొందడం లాంటివి జరుగుతూ ఉంటాయని తెలిపారు. వీటన్నింటికీ సరియైన వైద్య చికిత్స తో పాటు సంతాన సాఫల్య పై తగిన ఆరోగ్య వైద్య చికిత్సలను కూడా డాక్టర్ లావణ్య కూడా వివరిస్తారని తెలిపారు. కావున సంతానం లేని వారు ఇటువంటి అవగాహన శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మంత్రి సత్యకుమార్‌ను అభినందించిన పరిటాల శ్రీరామ్



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రి శత్యకుమార్ ను పరిటాల శ్రీరామ్ కలసి అభినందించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో నూతన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ధర్మవరం నియోజకవర్గ శాసన సభ్యులు గా బిజెపి నుంచి ఎన్నికై సత్య కుమార్ యాదవ్ కు చంద్రబాబు మంత్రివర్గంలో అవకాశం కలిగింది. దీంతో విజయవాడలోని అయన కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ కలసి ఆత్మీయ ఆలింగనం చేసుకొని అభినందించారు. పరిటాల శ్రీరామ్ పూలబొకే తో సత్యకుమార్ యాదవ్ ను మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. సత్య కుమార్ విజయంలో పరిటాల శ్రీరామ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. సత్య కుమార్ కూడా ప్రతిగా పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కస్తూరిరంగనాథ స్వామి దేవాలయ పునర్నిర్మాణం కొరకు రూ.50,116లు విరాళం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం వానవోలు గ్రామంలో వెలసిన అతి పురాతనమైన కస్తూరి రంగనాథ స్వామి దేవాలయం పునర్నిర్మాణం కోసం ఓడిసి మండలం బొమ్మ రెడ్డి చెరువు గ్రామస్తులైన ఇండ్లూరి వెంకటరమణ నాయుడు, లక్ష్మీదేవి దంపతులు తన వంతు సహాయంగా భగవంతునికి రూ.50116లు విరాళంను ఆలయ పూజారి మరియు కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఆలయ పూజారి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు వారి కుటుంబ సభ్యులకి కృతజ్ఞతలు తెలియజేయడమైనది.

## మండల విద్యాశాఖ కార్యాలయం తనిఖీ

**- పెనుకొండ ఉప విద్యాశాఖాధికారి రంగస్వామి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను గురువారం పున:ప్రారంభించడం జరిగింది. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం నుండి చేరిన స్టూడెంట్ కిట్స్‌ను మండలం స్టాక్ పాయింట్ నుండి ఫేస్ వన్‌లో భాగంగా పాఠశాలలకు సరఫరా చేయడం జరిగుతున్నది. అందులో భాగంగా పెనుకొండ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి మండల స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేయడం జరిగింది. స్టూడెంట్ కిట్స్‌ను సక్రమంగా పాఠశాలలకు పాఠశాల నుండి విద్యార్థిని, విద్యార్థులకు అందజేయాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె గోపాల్, సిఆర్ఎంటిలు, పిటిఐలు, ఎంఇఓ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టండి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రాణాంతకమైన మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు సోకేందుకు కారణమైన దోమల వ్యాప్తి నియంత్రణ వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రణాళిక బద్ధమైన చర్యలు చేపట్టాలని ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. గురువారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయం పరిధిలో మలేరియా వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దోమల నియంత్రణకు అనుసరించాల్సిన చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులుగా పేర్కొన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పారిశుద్ధ మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఏడతెరిపి కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, వైద్య ఆరోగ్య సిబ్బంది అనుమానస్పద ప్రాంతాల్లో జ్వర సర్వే చేపట్టాలన్నారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యం పనులు చేపట్టి మురికి ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలన్నారు. మురికి నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడమే కాకుండా అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేయాలన్నారు. పట్టణంలోని ఐదు సచివాలయాలను సందర్శించి నేడు ( శుక్రవారం ) ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసం కార్యక్రమానికి ఆహ్వానం



ఓబుళదేవరచెరువు,మేజర్ న్యూస్ :మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొ త్తపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్య ప్పస్వామివారి దేవ స్థానంలో ఈ నెల16న నిర్వహించే అక్షరా భ్యాసం శుభ కార్యక్ర మానికి ఐసిడిఎస్ సిడీపిఓ వరలక్ష్మిని ఆహ్వానించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. గురువారం ఎంబి క్రాస్ గ్రామ సమీపంలో శిశు సంక్షేమ శాఖ కార్యా లయంలో సీడీపిఓ వరలక్ష్మిని గౌరవ పూర్వకంగా కలిసి కరపత్రం అందించి అక్షరాభ్యాసం శుభ కార్యంలో పాల్గొనాలని ఆహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు. 6 ఏళ్ల లోపు చిన్నారు లకు జూన్ 16న ఆది వారం 8 గంటల నుండి 10:30 వరకు అక్షరా భ్యాసం కార్యక్రమం నిర్వహించి,ఉచితంగా పలక,బలపాలు అందించి తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.అదే రోజు తెల్లవారుజా మున 5 గంటల నుండి 7:30 వరకు హెడ్ కానిస్టేబుల్ గౌడ్ దంపతుల ఆధ్వర్యం లో కాలజ్ఞాని శ్రీ పోతు లూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పూజలు నిర్వహిస్తార న్నారు.ఈకార్యక్రమంలో చిన్నారుల తల్లిదం డ్రులు, గ్రామ ప్రజలు పాల్గొని శుభప్రదం చేయాలని ఆయన కోరారు. ఆలయ సేవకులు బ్యాంకు శీనా తదితరులు పాల్గొ న్నారు.

## కుటాలపల్లిలో తేనె టీగలు దాడి.. పలువురికి గాయాలు



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ మండలంలోని కుటాలపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ పొలం పనులు చేస్తుం డగా తేనెటీగలు దాడి చేయడంతో ఎనిమిది మందికి గాయాల పాలయ్యారు. వీరిని కుటాలపల్లి గ్రామం నుంచి నల్లమాడ ప్రభు త్వ ఆసుపత్రికి తరలిం చి వైద్య చికిత్సలు అందించారు. గాయపడిన వారిలో కేశవరెడ్డి, వెంకట రామిరెడ్డి, బి కేశవరెడ్డి, డి రంగారెడ్డి, డి.రత్న మ్మ, అశోక్ కుమార్ రెడ్డి, కళ్యాణ్ కుమార్ రెడ్డిలు ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ నాయకు లు వారిని పరామర్శిం చారు.పరామర్శించిన వారిలో డాక్టర్ బుట్టి నాగభూషణ నాయు డు, దుద్దుకుంట గన్ రెడ్డి, ఏ భూనాథరెడ్డి, జి శివారెడ్డి,డి.హను మంత్ రెడ్డి , ఎం.రవి కుమార్, ఎన్ నరసిం హులు, వై.అనిల్ కుమార్, కనుముక్కల నరసింహులు, బాల కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడులలో మీ పిల్లల్ని చేర్పించండి

**– ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ రియాజ్**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఓబులదేవరచెరువు మండలం లోని గౌని పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయుల మహ మ్మద్ రియాజ్ ఆధ్వ ర్యంలో యూపీ స్కూల్ ఉండే గ్రామాలను సందర్శించి తల్లిదం డ్రులకు మీ పిల్లలని ప్రభుత్వ బడులకు చేర్పించండని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మహమ్మద్ రియాజ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అత్యు త్తమ బోధన చేయడం జరుగుతోందని, నిపుణులైన ఉపాధ్యా యులచే విద్యాబోధన ఉంటుందని ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తే వేలు ఫీజులు చెల్లించాలని అదే ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యను అందించడం జరుగుతోందని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ రియాజ్, ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, నరసిం హారెడ్డి, పీఎం భాష, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలపై నాకు మరింత బాధ్యత పెరిగింది

**– 16న కార్యక ర్తలతో ఆత్మీయ సమావేశం**

**– కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

కదిరి, మేజర్ న్యూస్ : 2024 సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, బిజెపి ,జనసేన కూట మిని రాష్ట్ర ప్రజలు గెలిపించుకు న్నారని, అలాగే కదిరి నియోజ కవర్గ ఎమ్మెల్యేగా తన ను గెలిపించారని వారందరికీ ధన్యవా దాలు తెలియజేస్తు న్నట్లు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే కందికుంట సగృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే కందికుం ట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ ప్రజలు తనపై నమ్మకం ఉంచి తనను గెలిపించారని, ఇందులో టిడిపి, జన సేన, బిజెపి కార్య కర్తలు తన విజయానికి కృషి చేశారన్నారు. కదిరి నియో జకవర్గ ప్రజలు తనపై బాధ్యత పెట్టారని నమ్మకాన్ని నిలబెట్టుకోవ డంతో పాటు ఈ ప్రాంత అభి వృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. 20 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఎన్నో పోరాటా లు చేసా మని, జగన్మో హన్ రెడ్డి పాలన లో నియోజ కవర్గంలో నాయకులు, కార్యకర్తల పై పెట్టిన కేసులు పెట్టారన్నారు. స్థానికంగా ఉన్న నాయ కులకు ప్రాధాన్య త ఇవ్వడంతో పాటు అభివృద్ధి పనుల సైతం చేపడతామ న్నారు. తాను ప్రచారానికి వెళ్తున్న సమయంలో స్థానికం గా ఉన్న నాయకు లు తనతో పాటు కార్యక ర్తలు నాయ కులకు భోజనాలు పెట్టారని తెలిపారు. వారందరికీ భోజనాలు పెట్టాల న్న ఉద్దేశంతో ఈ నెల 16న కదిరి పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10:30 గంటలకు టిడిపి బిజె పి జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆపై నాయ కులు, కార్యకర్తలకు ఇందు భోజనం సైతం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. బిజెపి ఇంచార్జ్ ఎంఎస్ పార్థసారథి, వంశీకృష్ణ, జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తోపాటు నాయకులందరూ పాల్గొనాలని ఆహ్వానిం చడం జరిగిందని తెలిపారు. ప్రతి నాయకుడు కార్యకర్త ఇదే ఆహ్వానంగా భావించి ఆత్మీయ సమావేశం, విందు భోజన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్ బాబు, నల్ల చెరువు కన్వీనర్ రాజశేఖర్ నాయకులు పాల్గొన్నారు.



## వయోజనుల క్షయ వ్యాక్సినేషన్ కార్యక్రమం

కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి వైద్య ఆరోగ్య సిబ్బంది వారు కదిరి డిపో నందు పనిచే యుచున్న డ్రైవర్లు, కండక్టర్లు,గ్యారేజి సిబ్బందికి పదవీ విరమణ పొందిన సీనియర్ సిటిజన్లకు గురువారం నాడు బి.సి.జి వ్యాక్సినేషన్ వేశారు. సాధారణంగా రన్నింగ్ స్టాఫ్ లో స్మోకింగ్ అలవాటు వున్నవారు, షుగర్ వ్యాధిగ్రస్తులు వున్నా రని, కావున వారి ఆరోగ్య పరిరక్షణ భవిష్యత్తులో టిబి లాంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించి నామని కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దిన్ తెలిపారు. ఈ వ్యాక్సి నేషన్ వలన ఎలాంటి దుష్పరిణామములు లేవని ఆ శాఖ అధి కారులు మలేరియా టిబి శ్రీనివాసులు తెలిపారు. గురువారం దాదాపు 100 మంది ఉద్యోగులు,రిటైర్డు ఉద్యోగులు ఈ సౌక ర్యము వినియోగిం చుకున్నారని అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్ తెలి పారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది తో పాటు ఆర్టీసీ సిబ్బంది



హరిమోహన్, ఎన్.వి. రమణ, శంకరప్ప, రవీంద్ర, యాకూబ్ ఖాన్, బాష, నరసిం గరావు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై హర్షం వ్యక్తం



తనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రమాణస్వీకారం తర్వాత మెగా డీఎస్సీ 16347 పోస్టులు భర్తీకి గురువారం ముఖ్యమంత్రి మొదటి సంతకం చేయడంతో తెలుగు యువత మండల అధ్యక్షుడు కావిడి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ గత ప్రభుత్వం లో డీఎస్సీ పోస్టుల పైన అనేక పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నా రు. ఆ తరుణంలో చంద్రబాబు నాయుడు నిరుద్యోగులకు మాట ఇచ్చి మొదటి సంత కమే మెగా డీఎస్సీకి ప్రతిపాదనలు చేయ డం చాలా ఆనందకర మన్నారు. వీటితో పాటు రాష్ట్ర రైతాంగా నికి ఆస్తులకు భద్రత లేని భూహక్కు చట్టం ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేయడం, అవ్వ తాతలకు పెన్షన్ రూ.4,000 పెంపు, అన్న క్యాంటీన్లు పునాది కరుణ, స్కిల్ సెన్సెస్ లాంటి ముఖ్యమైన వాటిని మొదటి రోజే ఇలాంటి పథకాలపై ప్రతిపాదనలు చేయ డం హర్షించదగ్గ విషయం అన్నారు.

## ఏపీ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షునిగా కొత్తకోట హరీష్




కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఏపీఎస్ఎఫ్ ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో సత్యసాయి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులను రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా కొత్తకోట హరీష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండి శివ లకు నియా మక పత్రాన్ని అందజేశారు.

## ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేయడం హర్షనీయం

**– ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండవ సంతకం చేసి రద్దు చేయడం హర్షనీ యమని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనాలో చితంగా తీసుకువచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టం వల్ల రైతులు అభద్రతాభావానికి గురయ్యారన్నారు. చట్టంలో పొందుపరిచిన నిబంధనలు రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధంగా ఉన్నాయని, రైతాంగం తో పాటు స్థిరాస్తిదారులు ఆ నిబంధనలు చూసి భూములు కోల్పోతామని ఆవేదన చెందారన్నారు. ఈ చట్టం ను రద్దు చేయాలని న్యాయవాదులు సుదీర్ఘకాలం ఆందోళన చేశారన్నారు. ఈ చట్టాన్ని అధ్యయనం చేసిన రైతు, ప్రజాసంఘాలు కూడా ఈ చట్టాన్ని రద్దు చేయాలని అనేక



రూపాలలో అప్పుడు ప్రభుత్వంకు విన్నవించారన్నారు...అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం పెడ చెవిన పెట్టింది. ..ప్రజా ఆందోళనను దృష్టిలో పెట్టుకొని నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం యాక్ట్ ని రద్దు చేయడం హర్షనీయ మన్నారు. వీటితోపాటు 16,347 డిఎస్సి పోస్టుల ఫైలు పైన,4000 రూపాయల పెన్షన్ ఫైల్ పైన, స్కిల్ సెన్సస్ ఫైల్ పైన, పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటిన్ ని పునరుద్ధరణ పైన సంతకాలు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన దశలో రైతాంగ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి సారించాలని కోరారు.

# నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చిన్నారి క్రిస్టినా సియారా పేరు నమోదు చేయడం జిల్లాకు గర్వకారణం

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

అనంతపురం మేజర్ న్యూస్: నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చిన్నారి క్రిస్టినా సియారా పేరు నమోదు చేయడం జిల్లాకు ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. అనంతపురం జిల్లా, గుంతకల్లు పట్టణం మోదీనాబాద్ కు చెందిన రైల్వే ఉద్యోగి (ఎలక్ట్రికల్ శాఖ) పి.సుధాకర్, సింధు దంపతుల కుమార్తె 4 నెలల చిన్నారి క్రిస్టినా సియారా ఫ్లాష్ కార్డ్‌లను ( ఆల్ఫాబిట్స్, అనిమల్స్, ఫ్రూట్స్, బర్డ్స్ లాంటివి) గుర్తించడంలో అతి చిన్న వయస్సు కలదిగా నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పేరు నమోదు చేసింది. గురువారం అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో చిన్నారి క్రిస్టినా సియారాతో కలిసి తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ని కలిశారు. చిన్నారిని వెరీ గుడ్ అంటూ జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారిని సాధారణ అమ్మాయి లా పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారికి ఎంతో ప్రతిభ ఉందని, భవిష్యత్తులో కూడా చిన్నారికి ప్రోత్సాహం అందించాలన్నారు. చిన్నారి తల్లితండ్రులు మాట్లాడుతూ 149 ఫ్లాష్ కార్డ్‌లను



గుర్తించి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చిన్నారి క్రిస్టినా సియారా పేరు నమోదు చేసిందన్నారు. ఇంతకుముందు కర్ణాటక కు చెందిన పాప 125 ఫ్లాష్ కార్డ్‌లను గుర్తించిందని, ఆ పాప రికార్డును చిన్నారి బ్రేక్ చేసిందని తెలిపారు. ఈనెల 7వ తేదీన చిన్నారి 3 నెలల 15 రోజుల వయస్సులో వరల్డ్ రికార్డ్ నెలకొల్పిందని నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుంచి సర్టిఫికేషన్ రావడం జరిగిందన్నారు. తమ చిన్నారిని అభినందించడం పట్ల జిల్లా కలెక్టర్ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన మేర విత్తనం అందించండి..

**– ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యవసాయ అధికారులకు పరిటాల సునీత సూచన..**

**– రైతు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి – రైతు భరోసా కేంద్రం పరిశీలన..**

**రామగిరి మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో సంవృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని.. ఇలాంటి సమయంలో రైతులకు అవసరమైన విత్తనాన్ని అందుబాటులో ఉంచాలని.. రెండు జిల్లాల వ్యవసాయ అధికారులకు మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సుచించారు. ఎమ్మెల్యే అయ్యాక జిల్లాలో ఎవరూ చేయని విధంగా రైతు సమస్యలపై ఆమె దృష్టి సారించారు. గురువారం నసనకోట పంచాయతీలోని రైతు భరోసా కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అక్కడ రైతులకు వేరుశెనగ విత్తనం అందిస్తున్న తీరు, అందుబాటులో ఉన్న స్టాక్ గురించి ఆరా తీశారు. రైతులు ఎక్కువగా వేరుశెనగ, కందులు, ఆముదం విత్తనం అడుగుతున్నారని సిబ్బంది సునీత దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సునీత రెండు జిల్లాల వ్యవసాయశాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. గతంలో వర్షాభావ పరిస్థితులు, వరుస పంట నష్టాలు ఎదురవుతున్న నేపథ్యంలో వేరుశెనగ సాగు తగ్గిందని.. అయితే ఇప్పుడు వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని.. రైతులు వేరుశెనగ వేయాలని ఆసక్తి చూపుతున్నట్టు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి అవరసమైన విత్తనాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే అంతర పంటగా కంది కూడా ఎక్కువగా అడుగుతున్నారన్నారు. ఆముదంతో పాటు చిరు ధాన్యాల విత్తనం కూడా రైతులు సాగు



చేస్తారని.. ఇందుకు సంబంధించిన విత్తనాన్ని సిద్ధంగా ఉంచాలన్నారు.

ఈ విషయాన్ని రెండు జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్తానన్నారు. రైతులు సకాలంలో విత్తనం వేసేలా చొరవ తీసుకోవాలన్నారు. వారికి అవసరమైన సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు చేయడమే కాకుండా వ్యవసాయశాఖ సిబ్బంది పొలాల్లో పర్యటించేలా చర్యలు తీసుకోవాలని సునీత అధికారులతో అన్నారు. దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనం మాత్రమే సరఫరా చేయాలన్నారు. రైతులకు విత్తనం తీసుకునేటప్పుడు నాణ్యత లేకుంటే వెంటనే వెనక్కు ఇవ్వాలన్నారు. వ్యవసాయశాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలన్నారు. వారు స్పందించకపోతే.. నా దృష్టికి తీసుకుని రావాలని సునీత సూచించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన ఈశ్వర్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని రాజకీయ పరిస్థితులను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు.

# ఎమ్మెల్యే కందికుంటను కలిసిన నల్లమాడ డిప్యూటీ తహశీల్దార్



కదిరి టౌన్, మేజర్ న్యూస్: నల్లమాడ మండల డిప్యూటీ తాసిల్దార్ దేవేంద్ర నాయక్ గురువారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో కదిరి ఎమ్మెల్యే గా కందికుంట వెంకట ప్రసాద్ గెలుపొందారని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు డిప్యూటీ తాసిల్దార్ పేర్కొన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వీఆర్వో వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడు తూ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ఎన్నికల ప్రచార సమయంలోను పోలింగ్, పోలింగ్ అనంతరం స్టేషన్ పరిధిలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా స్థానిక సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించారన్నారు. పోలింగ్ అనంతరం గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా తగు ముందస్తు చర్య లు చేపట్టారని, భవి ష్యత్తులో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా తగు చర్యలు చేపట్టడం జరిగిందని తద్వా రా ఎన్నికల నాటండి నేటి వరకు ఎటువంటి ఉద్విక్త పరిస్థితులు నెలకొనకుండా కృషి చేశారన్నారు. భవి ష్యత్తులో ప్రశాంత వాతావరణ కొనసాగేలా చర్యలు తీసు కోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం మండలంలో నెలకొన్న పరిస్థితుల గురించి, స్టేషన్ నిర్వహణ సిబ్బంది పనితీరుపై సీఐ ఎతేంద్రనుండి సమాచారం సేకరిం చామన్నారు. రాజ కీయ పార్టీలు ప్రశాంత వాతావరణము కలిగించేలా ఎటువంటి చర్యలు చేపట్టకుండా సంయమనముతో వ్యవహరించాలన్నారు. అసాంఘిక కార్యక లాపాలకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రయత్నించిన చర్యలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో సిఐ యతేంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఏపీఎస్ఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

అనంతపురం విద్య/ రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోనీ ఏపీఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లా కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏపీఎస్ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర హాజరై మాట్లాడారు. ఈ సమావేశానికి ఏపీఎస్ఎఫ్ నగర అధ్యక్షులు గురుసాయి అధ్యక్ష వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యారంగ వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కారమే ప్రధాన అజెండా గా పనిచేయాలని ఏపీఎస్ఎఫ్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థ లో జరుగుతున్న ఫీజు దోపిడీకి వ్యతిరేకంగా, ప్రభుత్వ విద్యార్థులకు మౌనికవసతుల పైన, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా ప్రతి ఒక్క నాయకుడు పని చేయాలని తెలియజేశారు. అనంతరం సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా కొత్తకోట హరీష్, ప్రధాన కార్యదర్శిగా బండి శివ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు 25% ఉచిత సీట్లు ఇవ్వని విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

### – డీఈఓకు దళిత సంఘాల నాయకుల విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విద్యా హక్కు చట్టం ప్రకారం నిరుపేద ఎస్సీ ,ఎస్టీలకు 25 శాతం ఉచిత సీట్లు ఇవ్వని జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓ వరలక్ష్మికి దళిత సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కన్వీనర్ డా. చెన్నొల్ల తిరుపాలు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని కార్పొరేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతు న్నాయని విమర్శించారు. ధనార్జనే ధ్యేయంగా అధిక పీజులు వసూలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థలలో నిరుపేద విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు 25% సీట్లు ఉచితంగా కేటాయించాలని డీఈఓ ను కోరారు. జిల్లాలో 25% ఉచిత సీట్లు కేటాయించని విద్యాసంస్థల గుర్తింపును కూడా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల పేరుపైనే పుస్తకాల ముద్రించి విద్య హక్కు చట్టం కు వ్యతిరేకంగా పుస్తకాలు పంపిణీ చేసే స్కూలు పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డీఈఓ ను కోరారు. ఆమె వెంటనే స్పందిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప, ఎమ్మార్పీఎస్ రాప్తాడు నియోజకవర్గ కన్వీనర్ పక్కీరప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ అసిస్టెంట్ నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన ఆవు దూడ

నల్లమాడ, మేజర్ న్యూస్ : పసి పిల్లలతో సమా నంగా ఎంతో అల్లా రుముద్దుగా పెంచుకున్న ఆవు దూడ అనారోగ్యం ఉండడం, వెటర్నరీ అసిస్టెంట్ నరేష్ నిర్లక్ష్యంతో మృతి చెందినట్లు యజమాని మండల పరిధిలోని అప్పయ్య గారి పల్లి గ్రామానికి చెందిన అనిప్ వాపో యారు. ఆయన తెలిపిన వివరాల మేరకు తన గేద దూడ పది రోజుల క్రితం జ్వరం బారిన పడి ఉందని, అనేకమార్లు వెటర్నరీ అసిస్టెంట్ నరేష్‌కు విన్నవించిన స్పందించలేదన్నారు.నల్లమాడ-2 సచివాల యం పరిధిలోని పశు వుల ఆసుపత్రిలో పని చేసే డాక్టర్ నరేష్ నిర్లక్ష్యం కారణంగానే తన ఆవు దూడ మృ త్యువాత పడినట్లు ఆయన ఆవేదన చెందారు. ఇదే విష యాన్ని సంబంధిత డాక్టర్ కు తెలియజే యడం జరిగిందని డాక్టర్ సైతం ఆ వెటర్నరీ అసిస్టెంట్ కు గ్రామానికి వెళ్లి గేదె దూడను పరీక్షించి చూడాలని ఆదేశించిన ఆయన స్పందించక పోగా తాము ఫోన్ చేసినప్పుడల్లా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నాడని తెలిపారు . ప్రారంభ దశలో ఆవు దూడకు జ్వరం వస్తోందని డాక్టర్ నరేష్ కు తెలపగా రెండు రోజులు స్పందించ లేదని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యం చేసిన వెటర్నరీ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి పరిస్థితి మరో రైతుకు



రాకుండా చూడాలని ఉన్నతాధి కారులను కోరుతు న్నట్లు రైతు అనీఫ్ పేర్కొన్నారు. ఈ విష యంపై డాక్టర్ శ్రీహరి నాయకు వివరణ కోరగా సంబంధిత వెటర్నరీ అసిస్టెంట్ మందలించడం జరిగిందని ఉన్నతాధి కారులకు ఇదే విషయాన్ని తెలియ జేసినట్లు తెలిపారు.

# ముడుపులు ఇచ్చుకో..పర్మిషన్లు తీసుకో..

**– విచ్చలవిడిగా విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేసిన డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలి**

**– డీఈఓ కార్యాలయం దగ్గర ఏఐఎస్ఎఫ్ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ధర్నా**



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం నగర పరిధిలో అపార్ట్మెంట్లలో బిల్డింగ్ నిర్మాణంలో ఉన్న విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేసిన డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావును విధుల నుంచి తొలగించాలని ఏఐఎస్ఎఫ్ ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనుముల నరేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో కార్పొరేట్ విద్యాసంస్థలు కాసులు ఇచ్చుకో అనుమతులు తీసుకో అన్నట్టు జిల్లా డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అపార్ట్మెంట్లో నిర్మాణంలో ఉన్న వాటికి విద్యాసంస్థల పర్మిషన్ ఎలా మంజూరు జారీ చేస్తారని ప్రశ్నించారు. నాలుగవ రోడ్డులో ఉన్న అపార్ట్మెంట్లో నడుపుతున్న భాష్యం స్కూల్ కి ఏ విధంగా అనుమతి మంజూరు చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎడిఫై వరల్డ్ స్కూల్ కు జిల్లా విద్యాశాఖ అధికారులు అనుమతిని రిజెక్ట్ చేసినప్పటికీ పై అధికారులు ఎలా అనుమతి మంజూరు చేశారని ప్రశ్నించారు. నగరంలో కార్పొరేట్ విద్యాసంస్థలు పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్నారని ప్రత్యక్షంగా ఆధారాలతో సహా డిప్యూటీ డిఈఓ కి ఎంఈఓ కి వీడియో క్లిప్పింగ్ లతో సహా అందజేసిన కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకుండా కనీసం వారికి నోటీసులు గాని ఫైన్లు గాని వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో స్పందించి తన పదవి కాలంలో విచ్చలవిడిగా నగరంలో పర్మిషన్లు మంజూరు చేసిన డిప్యూటీ డిఈఓ పైన సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిబంధనలు తుంగలో తొక్కుతూ పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్ విద్యాసంస్థలను తనిఖీ చేసి వాటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నగర నాయకులు హరికృష్ణ హర్ష సమీర్ రారాజు ఎన్ ఎస్ యు ఐ నాయకులు హర్షద్ సాయి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను వేధిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..

**– కాట్ బుకింగ్, పుస్తకాలు యూనిఫామ్ లు విక్రయిస్తున్న శ్రీ చైతన్య**

**– విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడంతో ఏఐఎస్బి, విఎన్ఐవి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష..**

**– శ్రీ చైతన్య పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ లను సీజ్ చేసిన ఎంఈఓ**



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం సాక్షి ఆఫీస్ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి, విఎన్ఐవి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. కాట్ బుకింగ్ కోసం 50% ఫీజు చెల్లించకపోతే ఇబ్బందులకు గురి చేస్తున్నారని, శ్రీ చైతన్య పేరిట ముద్రించిన పుస్తకాలు యూనిఫామ్ కొనకపోతే తరగతులకు అనుమతించడం లేదని విద్యార్థి నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆధారాలతో సహా ఆందోళనలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు స్పందించక పోవడం పట్ల ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, విఎన్ఐవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరాహార దీక్షకు బైఠాయించారు. పెట్టికేలకు స్పందించిన ఎంఈఓ శ్రీ చైతన్య పేరిట ముద్రించిన పుస్తకాలు యూనిఫామ్ లు ఉన్న గదిని సీజ్ చేశారు. విద్య పేరుతో దోపిడీ చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పృథ్వి హెచ్చరించారు. కార్యక్రమంలో మనోజ్, మురళి, సురేష్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సహకారం

### – రూ.1.50 లక్షలతో కిరాణా దుకాణంను ఏర్పాటు చేయించి స్వయం ఉపాధి కల్పన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ "హెూప్ ఫర్ స్పందన" ఆద్వర్యంలో సంస్థ 155 వ షాపును రాప్తాడు మండలం, ఉప్పర పల్లి పంచాయితీ పరిధిలో నిరుపేద కుటుంబమైన హుస్సేన్ బి కుటుంబానికి స్వయం ఉపాధి లో భాగంగా దాదాపు లక్ష 1.50 వేల రూపాయలతో కూడిన ఈ కిరాణా షాపు కి ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ 'ఏకం' సంస్థ ఆర్థిక సహకారం అందించారు. దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 100 షాపులను పూర్తి చేసుకున్న హెూప్ ఫర్ స్పందన గురువారం 155 షాపు ను సంస్థ ఉపాధ్యక్షుడు లక్ష్మీ నరసింహం కోట పర్యవేక్షణలో, రెండు తెలుగు రాష్ట్రాల సంస్థ సమన్వయకర్త డా. రఘు ఆరికపూడి ఆధ్వర్యంలో, సంస్థ సభ్యులు నంద్యాల రఘు నాథ్ , ట్రెడ్ సంస్థ సభ్యులు యం. సుధాకర్ , రాజ్ కుమార్, దయ్యాల మహేష్ గ్రామ ప్రజల సమక్షంలో ప్రారంభోత్సవం నిర్వహించారు.

## రూ. 32.25 లక్షలకు లేపాక్షి బస్టాండ్‌లో ప్రైవేటు వాహనాలు నిలుపుటకు వేలంపాట

### – వారపు సంత వేలం వాయిదా

లేపాక్షి మేజర్ న్యూస్:-మండల కేంద్రమైన లేపాక్షి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ ఆదినారాయణ అధ్యక్షతన బస్టాండు, వారపు సంత వేలం పాట ను నిర్వహించారు.ఈ వేలం పాటలో 10 మంది వేలం పాటదారులు పాల్గొన్నారు. లేపాక్షి గ్రామానికి చెందిన సైపుల్లా బస్టాండులో ప్రైవేటు వాహనాలు నిలుపుటకు రూ.32,25000లు కి వేలం పాటను దక్కించుకున్నారు. వారపు సంతను రూ.1,80,000 ల వరకు వేలం పాడడం జరిగింది అయితే వారపు సంతను రూ.3 లక్షల వరకు పాడాలనే పంచాయితీ నిభందనలు విధించడంతో వేలం పాటదారులు మద్యలోనే వేలం పాటను నిలిపి వేయడంతో వారపు సంత వేలం పాటను వాయిదా వేసామని, తిరిగి శనివారం మరోసారి వేలం నిర్వహిస్తామని ఈఓఆర్‌డి శివన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమేష్ , ఎస్ఐ గోపి, వేలం పాటదారులు, పోలీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు ఆలయ భూముల కౌలు వేలం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవి ఆంజనేయ స్వామి ఆలయ భూములను కౌలుకు ఇచ్చేందుకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఉరవకొండ సమూహ ఆలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం భూముల కౌలుకు సంబంధించి వేలం వివరాలను ఆలయ అధికారి విలేకరులకు వెల్లడించారు. ఈ నెల 14వ తేదీ ( నేడు శుక్రవారం ) ఉదయం 11 గంటలకు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా దేవదాయ శాఖ ఆదేశాల మేరకు మూడు సంవత్సరాల పరిమితికి ( 2024... 2025 నుంచి 2026... 2027, 14.06.2024 నుంచి 31.03.2027 వరకు ) బహిరంగ వేలం ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం హిందూ ధర్మదాయ దేవదాయ శాఖ అధికారుల మంజూరుకు లోబడి ఉండునని సూచించారు. రూ వెయ్యి ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలని గుర్తు చేశారు. వేలం పాట ముగిసిన వెంటనే సంబంధిత మొత్తాన్ని చెల్లించి రసీదులు పొందవలెనని తెలిపారు. ఎలాంటి బకాయిలు ఉన్నా వేలంలో పాల్గొనేందుకు అలాంటివారు అనర్హులని వెల్లడించారు. వేలాన్ని రద్దు చేయుటకు, వాయిదా వేయడానికి దేవదాయ శాఖ అధికారులకు పూర్తి అధికారం ఉందని చెప్పారు. మిగతా వివరాలను సమూహ దేవాలయ కార్యాలయం గవి మఠంలోని అధికారులను సంప్రదించాలని సమూహ ఆలయ కార్యనిర్వాణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు.

## స్పాంజ్ ఐరన్ కంపెనీ నుంచి మా పొలాలను కాపాడండి

### బొమ్మనహల్ రైతుల ఆవేదన

**కనేకల్లు (బొమ్మనహల్), మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ మండలం స్పాంజ్ ఐరన్ కంపెనీ నుండి వచ్చే దుమ్ము, ధూళి, పొగ కాలుష్యం వలన తమ పంటలు నాశనమైతున్నాయని కాపాడాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ మరియు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తపరిచారు. తహసిల్దార్ కి రైతులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సర్మాస్ రాయదుర్గం తాలూకా ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి బొమ్మనహాల్ మండలం సీపీఐ ఇన్చార్జ్ గౌస్ పీర్, రాయదుర్గం సీపీఐ తాలూకా కార్యవర్గ సభ్యుడు కోట్రెష్ మాట్లాడుతూ నేమకల్లు గ్రామ పరిధిలో వెలసిన స్పాంజ్ ఐరన్ కంపెనీలు అయిన జేఆర్ మెటల్స్. ఎస్ఎల్వి రావుస్, సాయి బాలాజీ, రామాంజినేయ స్టీల్ పరిశ్రమల వల్ల పంట పొలాల పై వచ్చే దుమ్ము ధూళి కాలుష్యం నుండి నేమ్ కల్ గ్రామం నుండి డి హిరేహాల్ మండలం హిర్దేహాళ్ దారి పొడుగునా నేమ్ కల్ రైతుల పంటపొలాలు ఉన్నాయన్నారు. అక్కడ వెలసిన స్పాంజ్ ఐరన్ తో పంటలు దెబ్బతింటున్నాయి. స్పంజ్ హైరాన్ స్టీల్ ఫ్యాక్టరీలో ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదన్నారు. ఈ పరిశ్రమలు వల్ల వచ్చు దుమ్ము. దూళి వల్ల పంటలు మీద పడి పంటలుదిగుబడి లేక నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుంది. గతంలో కూడా తాసిల్దారుకి చాలాసార్లు విన్నవించుకున్న ఫలితం లేదన్నారు. పరిశ్రమల యాజమాన్యంతో కూడా మొరపెట్టుకున్నాము. అయిన మాకు ఎటువంటి న్యాయం జరగలేదు. ప్రభుత్వం ద్వారా గాని అటు పరిశ్రమల ద్వారా గాని సరియైన సహాయ సహకారాలు అందలేదు అన్నారు. యజమాన్యం మాత్రం అక్కడ ఉన్న పంట పొలాల రైతులకు ఎకరాకు 1800 నుంచి 2200 రూపాయల వరకు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ప్రతి ఎకరాకు ప్రభుత్వ నిబంధన ప్రకారం 15000 నుంచి 30 వేల రూపాయల వరకు కంపెనీ చెల్లించాల్సింది కానీ అరకొరగా ఇస్తూ రైతులను ముంచేస్తున్నారు అన్నారు .కంది వేరుశనగ పత్తి మొక్కజొన్న మిర్చి తదితర పంటలు సాగు చేస్తూ ప్రతి ఎకరాకు 30వేల నుండి 40 వేల వరకు పెట్టుబడి పెడుతున్నాం. కానీ దుమ్ము దులివల్ల పంటలు పూర్తిగా దెబ్బతిని నష్టం వాటిల్లుతున్నది. మొలిచే విత్తనం పైనే డస్ట్ పడడంతో మొక్క అభివృద్ధి చెందక చనిపోతున్నదనీ రైతులు వాపోతున్నారన్నారు. మా పూర్వికులు ఆస్తి నుండి ఈ పంట పొలాలను నమ్ముకొని పంటలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాము. విషయంపై స్పందించి పరిశ్రమల యాజమాన్యంపై చర్యలు తీసుకొని మాకు సరైన న్యాయం చేయాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టం ఏ మాత్రం వాటిల్లుతుందో పంట పొలాలను పరిశీలించి పంట నష్టపరిహారం అందించాలని పంట పొలాల రైతులందరికీ న్యాయం చేయాలని తహశీల్దార్ కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సహాయక కార్యదర్శి సీపీఐ గురుస్వామి, సిపిఐ ఏపీ రైతు సంఘం నాయకులు నర్సింహులు, రఫీ, ప్రశాంత్, ఛందావుసేన్ నేమకల్లు గ్రామ రైతులు రామంజినేయులు, బసవన్ గౌడ్, మల్లన్న, తిమప్ప, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేఆర్ సూర్యనారాయణ పోకడ నాడు అలా!!!... నేడు ఇలా???.

**అనంతపురం, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల సర్వీసెస్ సంఘం ఇచ్చిన పత్రికా ప్రకటనను ఖండిస్తూ వివరణ ఇస్తున్నాం అని వాణిజ్య పన్నుల సర్వీసెస్ సంఘం అధ్యక్షులు శాంతముని, కార్యదర్శి రాఘవేంద్ర తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగిగా పని చేస్తూ, సంఘ నాయకుడిగా చలామణి అవుతూ కోట్లాది రూపాయలు ప్రభుత్వ ఆదాయంకు గండి కొడుతున్నాడనే అభియోగంతో శాఖాపరమైన నివేదిక ఆధారంగా ప్రభుత్వం కే.ఆర్ సూర్యనారాయణ పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగినది మరియు అందుకు సహకరించిన ఇతర ఉద్యోగులు కార్యవర్గ సభ్యులు కూడా అప్పటి ప్రభుత్వం సస్పెన్షన్ చేయడం మరియు వారు జైలు పాలు కావడం కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులందరికీ తెలిసిన విషయమే. కానీ సదరు నాయకుడు మాత్రం అజ్ఞాతంలోకి వెళ్లి ప్రభుత్వానికి దొరకకుండా, అరెస్ట్ కాకుండా సుమారు రోజుకు కోటి రూపాయలపైగా ఫీజు చెల్లించి తనవరకు మాత్రమే స్టే తెచ్చుకున్న సంగతి తెలిసిందే తనవెంట నడిచిన ఇతర ఉద్యోగుల సస్పెన్షన్ విషయం ఏ మాత్రం పట్టించుకోకుండా వదిలివేయడం జరిగింది. వాణిజ్య పన్నుల శాఖలో ఉన్న ఉద్యోగ సంఘాలలో ఒక సంఘంగా ఉన్న ఏపీ సిటీ సర్వీసెస్ అసోసియేషన్ సంఘమునకు రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కే ఆర్ సూర్యనారాయణకు ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులు ఏ విధంగా సమకూరాయో ఉద్యోగులందరికీ అధికారులందరికీ తెలిసిన విషయమే ఇది అవినీతి అక్రమ సంపాదన కాదంటారా.

కే. ఆర్ సూర్యనారాయణ సంఘానికి ఓ.డి(ఆన్ డ్యూటీ) ఫెసిలిటీ లేకపోయినా ఇతర సంఘాలకు ఉన్న సౌకర్యాన్ని అక్రమంగా, చట్ట విరుద్ధంగా తాను పొందడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాయకులు, సామాన్య కార్యకర్తలు మరియు సంఘ నాయకులు ఎవరైనా నూతనంగా ఎన్నిక కాబడిన ముఖ్యమంత్రిని కలవడం పరిపాటి. కానీ కే.ఆర్ సూర్యనారాయణ అనే వ్యక్తి ప్రభుత్వం మారగానే నూతనంగా ఎన్నిక కాబడిన ముఖ్యమంత్రి గారితో ఫోటో దిగి ఆయన తనకు అనుకూలంగా ఉన్నారని, వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులపై ఫిర్యాదు చేశానని శాఖలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. వేలాదిమంది కార్యకర్తలు ప్రజలు నేటి రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేఆర్ సూర్యనారాయణ కూడా అందులో ఒకరు... ఆ ఫోటోను రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ చూపిస్తూ నేను కూడా ఉన్నాను నన్ను నాయకుడిగా గుర్తించండి అనే విపరీత ధోరణిలో ఉండడం హాస్యాస్పదం.. విడ్డూరం.. ఇందులో ప్రత్యేకత ఏమీ లేదు అని.... ఉద్యోగులందరూ గమనిస్తున్నారు.తన అక్రమాలను సమర్థిస్తే ఒక విధంగా వ్యతిరేకిస్తే మరో విధంగా ఉన్నతాధికారులను బెదిరించడం కె ఆర్ సూర్యనారాయణ గారికి వెన్నతో పెట్టిన విద్య అని వాణిజ్య పన్నుల శాఖలో అందరికీ తెలిసినదే. మరొక సత్యదూరమైన విషయం ఏమిటంటే ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి గారు తన కేసు విషయమై ప్రముఖ న్యాయవాది లూథ్ర గారికి చెప్పి వారి సహకారాన్ని అందించారని దుష్ప్రచారం చేసుకుంటున్నారు. గతంలో ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని నానా దుర్భాషలాడి విమర్శించిన వీడియోలు యూట్యూబ్లలో కోకొల్లలు గా ఉన్నాయి.

ఈ క్రమంలో అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ తన కార్య కలాపాలను కొనసాగిస్తున్నారు. గతంలో కూడా ఇలాగే ఉన్నతాధికారులను, చివరకు ప్రభుత్వం మీద కూడ గవర్నర్ గారికి ఫిర్యాదు చేసి తన బ్లాక్ మెయిల్ రాజకీయాన్ని ప్రదర్శించి అప్పటి ప్రభుత్వం నకు దొరికిపోయిన సంగతి పత్రికల ద్వారా మనందరికీ తెలిసిందే . నియంత్రపు పోకడలు, బ్లాక్మెయిల్ రాజకీయ పద్ధతులను అనుసరించి కే.ఆర్ సూర్య నారాయణ తీసుకున్న నిర్ణయాలకు చాలామంది ఉద్యోగులు సస్పెన్షన్లు, జైలు శిక్షలు, ఎంక్వైరీలతో ఇప్పటికి మానసికంగా క్షోభ అనుభవిస్తున్నారు.

కేఆర్ సూర్యనారాయణ గారి ఒంటెద్దు పోకడలు నియంతృత్వ ధోరణి తో అధికారుల మీద తీవ్రమైన ఆరోపణలు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఒకే స్థానంలో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న తన వారిని మాత్రమే రక్షించుకునే ప్రయత్నంలో భాగంగా ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకురావడం వీటన్నింటికీ సరైన పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం తీసుకున్న శాఖా పరమైన పునర్వ్యవస్థీకరనే ఈ 2.0 దానిలో భాగంగా బదిలీలలో సామాన్య ఉద్యోగులు కూడా తీవ్రంగా నష్టపోయారు. ఇది వాస్తవం కాదా. ఇపుడు కొత్త ప్రభుత్వం ఏర్పడి బదిలీలు సమీపిస్తున్న ఈ తరుణంలో కొత్త నాటకాలకు తెరతీయడం ద్వారా ఉద్యోగులను మరోసారి ఇబ్బందులకు గురి చేయడమే.

2019 సంవత్సరంలో సదరు వ్యక్తి "భజనతో కాదు బాధ్యత" తో అని అప్పటి ప్రభుత్వాన్ని మంచి చేసుకునే ప్రయత్నంలో అధికారులను విమర్శిస్తూ వాణిజ్య పన్నుల శాఖ యొక్క ఔనత్యాన్ని భ్రష్టు పట్టించారు. 2019 ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేశాడు ఆ ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తో సాన్నిహిత్యాన్ని నడిపి తన సంఘానికి ( ఏ పీ జి ఈ ఏ ) చట్ట విరుద్ధంగా గుర్తింపు తెచ్చుకొని ఓ డి సౌకర్యం పొందడం జరిగింది. అంతేకాకుండా 2023వ సంవత్సరంలో సూర్యనారాయణ మరియు సంఘ సభ్యుల అవినీతి అక్రమాలపై అప్పటి వైసిపి ప్రభుత్వంలోని ఒక కీలక మంత్రి విజయవాడలోని వర్తకుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతు వేధిస్తున్న వ్యవహారాన్ని స్వయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దాని పర్యవసానమే సస్పెన్షన్లకు దారితీసింది.

నేటి 2024 ఎన్నికలలో వైసిపి పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం ఇప్పుడు తన వ్యక్తిగత స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మరియు తనపై ఉన్న అవినీతి కేసులన్నిటిని రద్దు చేయించుకోవడానికి తెలుగుదేశం పార్టీకి ప్రచారం చేశానని చెప్పుకుంటున్నాడు.

వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులను తన దైన శైలిలో బ్లాక్ మెయిల్ తో ఇబ్బందులకు గురి చేసే నైజం ఉన్న ఉద్యోగ సంఘ నాయకుడు శ్రీ కె ఆర్ సూర్యనారాయణ గారిని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు దూరంగా పెట్టాలని నూతన ప్రభుత్వం కూడా ఇతనిపై ఉన్న అన్ని కేసులను క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడమే కాకుండా ఇతని సంఘం యొక్క గుర్తింపును రద్దు చేయాలని ది సిటీ ఎన్జీవో అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

**ఉద్యోగులకు సంబంధించి ఏదైనా అభిప్రాయాలను ఒకరికొకరు గౌరవించుకునే సాంప్రదాయాన్ని పాటిస్తాం.**

రెండవ దశ సంస్కరణలో భాగంగా మన శాఖలో నష్టపోయిన ప్రతి ఉద్యోగిని తిరిగి వారి సొంత డివిజన్ కార్యాలయాలకు బదిలీ చేసే ప్రయత్నం ది సిటీ ఎన్జీవో సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని దానితోపాటు ఉద్యోగులకు జరిగిన నష్టాలు అన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చేస్తుందని ఈ విషయంలో ఆందోళన చెందవద్దని ఉద్యోగులకు మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాం.

## ఉగ్రవాద చర్యలను ఖండిస్తు భజరంగదళ్ నిరసన

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర విశ్వహిందూ పరిషత్ భజరంగ్దళ్ ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్లో జరిగిన ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర బజరంగ్దళ్ సాప్త హిక్ కన్వీనర్ కసాపురం రవి మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జమ్మూ కాశ్మీర్ తీవ్రవాదులు జీర్ణించుకోలేక అలాగే లోయలో హిందువుల ఆరాధ్య దైవం వైష్ణవి దేవి అమ్మవారిని దర్శించుకొని బస్సులో వస్తున్న భక్తులపై ఉగ్రవాదు చర్యలు పాల్పడుతూ వారిని విచక్షణా రహితంగా కాల్చడం జరిగిందని,



ఇలాంటి చర్యలకు దేశమంతా కూడా ఖండిస్తూ ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనాలు కార్యక్రమం ఎండగట్టడం కొరకు కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోని, హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిచే బజరంగ్దళ్ వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వలిపిరి ప్రభాకర్, పట్టణ సేవా ప్రముఖ బండి మురళి, సహసేవ ప్రముఖ నారాయణ రెడ్డి, నెట్టికంటి, మోహన్ నాయుడు, విశ్వనాథ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.